Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

ఆదివారం, ఆగస్టు 24, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## తేజస్వీ యాదవ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు



గడ్చిరోలి/కటిహార్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా అభ్యంతరకరమైన పోస్ట్‌ను ఎక్స్‌లో పోస్ట్ చేశారన్న ఆరోపణలపై బీహార్ ప్రతిపక్ష నేత తేజస్వీ యాదవ్‌పై మహారాష్ట్రలో కేసు నమోదైంది. గడ్చిరోలి బీజేపీ ఎమ్మెల్యే మిలింద్ నరొటే ఫిర్యాదు మేరకు బీఎన్ఎస్‌లోని వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశామని పోలీసులు శుక్రవారం చెప్పారు. ఈ పరిణామంపై తాజా తేజస్వీ యాదవ్ స్పందించారు. 'కేసులను చూసి భయపడను, ఇకపైనా నిజమే మాట్లాడుతా'అని ఆయన ప్రకటించారు. శుక్రవారం ప్రధాని మోదీ.. బీహార్ పర్యటన వేళ తేజస్వీ యాదవ్ 'ఎక్స్'లో బీహార్ ప్రజలకు మోదీ ఇచ్చిన హామీలన్నీ వట్టి భూటకమని విమర్శించారు. ఓటర్ అధికార్ యాత్రలో భాగంగా తేజస్వీ కటిహార్‌లో మీడియాతో మాట్లాడారు.



## ఫిరాయింపు ఎమ్మెల్యేలకు నోటీసులు

### ఐదుగురు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేసిన అసెంబ్లీ స్పీకర్

### 4 వారాల్లోగా సమాధానం ఇవ్వాలని గడువు

హైదరాబాద్: పార్టీ ఫిరాయింపునకు పాల్పడిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేసే ప్రక్రియను స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రారంభించారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశంపై అక్టోబర్ 31లోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు శాసనసభ స్పీకర్‌కు సూచించిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు నోటీసుల జారీ ప్రక్రియను స్పీకర్ ప్రారంభించారు. నోటీసులు అందుకున్న వారు నాలుగు వారాల్లోగా వివరణ ఇవ్వాలని పేర్కొన్నట్లు తెలిసింది.

**ఢిల్లీకి స్పీకర్ ప్రసాద్‌కుమార్**

ఢిల్లీలో జరిగే ఆలిండియా స్పీకర్స్ కాన్ఫరెన్స్‌లో పాల్గొనేందుకు శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్ నేతృత్వంలోని బృందం శనివారం శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఢిల్లీకి బయలుదేరింది.

(మిగతా 2వ పేజీలో)

# స్థానిక సంస్థల ఎన్నికలపై కమిటీ

## సభ్యులుగా భట్టి, ఉత్తమ్, శ్రీధర్‌బాబు, పొన్నం, సీతక్క

**సుదీర్ఘ చర్చ అనంతరం ఎన్నికలకు నిర్ణయం.. బీసీ రిజర్వేషన్లపై విస్తృత అభిప్రాయ సేకరణ 26 కల్లా నివేదిక**

**అధికారికంగా ఇవ్వగలమా? పార్టీ పరంగా ఇచ్చి వెళ్దామా అనే అంశాలను తేల్చనున్న కమిటీ**

**ఎన్నికలకు ఎలా వెళ్లాలన్న దానిపై పీఏసీ సభ్యుల భిన్నాభిప్రాయాలు .. న్యాయ నిపుణులతో చర్చిస్తామన్న డిప్యూటీ సీఎం భట్టి**

**బీసీలకు రిజర్వేషన్ల కల్పనపై 3 ఆప్షన్లను చర్చించామన్న మంత్రి ఉత్తమ్ .. సుప్రీంకు వెళ్లేది లేదు.. : సీఎం**



పీఏసీ సమావేశంలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో కేసీఆర్ తెచ్చిన చట్టం ప్రకారం ఒక్కశాతం కూడా అదనంగా బీసీలకు రిజర్వేషన్ రాదని, కానీ బీసీలకు మేలు జరగాలన్నదే తమ ఉద్దేశమని చెప్పారు. అందు కోసమే చట్టాన్ని సవరించి ఆర్డినెన్సు తెచ్చామని, ఆ ఆర్డినెన్సును గవర్నర్‌కు పంపితే ఆయన రాష్ట్రపతికి పంపారని చెప్పారు. రాష్ట్రపతికి పంపిన బిల్లులను 90 రోజుల్లో ఆమోదించాలన్న అంశంపై సుప్రీంకోర్టులో మన వాదనలను వినిపించేందుకు ఇద్దరు న్యాయవాదులను నియమించామని చెప్పారు.

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికలను వీలున్నంత త్వరగా నిర్వహించడానికే కాంగ్రెస్ పార్టీ మొగ్గుచూపుతోంది. ఈ విషయంలో కోర్టులకు వెళ్లి కేసులు వేయడం వల్ల కాలయాపన తప్ప ప్రయోజనం లేదని ఆ పార్టీలోని కీలక నేతలు అభిప్రాయపడుతున్నారు. ఈ మేరకు శనివారం సాయంత్రం గాంధీభవన్‌లో జరిగిన టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ), సలహా కమిటీల సమావేశంలో ఈ అంశంపై విస్తృతంగా చర్చ జరిగింది. సమావేశంలో భాగంగా పలువురు సభ్యులు తమ అభిప్రాయాలను వెల్లడించారు కొందరు పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలకు వెళదామని సూచించగా, మరికొందరు మాత్రం అధికారికంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తేనే మంచిదనే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఇదే అంశంపై సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ హైకోర్టు ఇచ్చిన గడువులోపు స్థానిక ఎన్నికలు పూర్తిచేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని చెప్పినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అధికారికంగా ఇవ్వగలమా లేదంటే పార్టీపరంగా ప్రకటించి ఎన్నికలకు వెళ్లాలా అనే అంశంపై న్యాయ నిపుణులతో సలహాలు, సంప్రదింపులు జరిపి పార్టీకి నివేదిక ఇచ్చేందుకుగాను ఐదుగురు మంత్రులతో ప్రత్యేక కమిటీని నియమించాలని పీఏసీ నిర్ణయించింది. ఈ నిర్ణయం మేరకు రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్,

(మిగతా 2వ పేజీలో)



## యూరియాపై ఆందోళన వద్దు

### ఆర్ఎఫ్‌సీఎల్‌లో ఉత్పత్తి పునరుద్ధరణపై మార్గనిర్దేశం

### సచివాలయంలో మంత్రులు తుమ్మల, శ్రీధర్‌బాబు సమీక్ష

హైదరాబాద్: యూరియా సరఫరా ను పెంచేందుకు మా ప్రభుత్వం అన్నిరకాల చర్యలు తీసుకుంటుందని, ప్రతిపక్షాల దుష్ప్రచారంతో రైతులు ఆందోళనకు గురి కావొద్దని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు విజ్ఞప్తి చేశారు. రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సీఎల్)

(మిగతా 2వ పేజీలో)



## ఆ తీర్పు నా ఒక్కడిది కాదు

### సుప్రీం కోర్టు 'సల్వాజుడుం' తీర్పు విషయంలో అమిత్‌షాతో వాదించబోను

### విపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్‌రెడ్డి స్పష్టీకరణ

న్యూఢిల్లీ: సాయుధ సల్వాజుడుం వ్యవస్థను సుప్రీంకోర్టు వ్యతిరేకించడం వల్లే నక్సలిజం ఇంకా ఉనికిలో ఉందని, దీనికి పరోక్షంగా సుదర్శన్‌రెడ్డి కారణమని కేంద్ర హెూం మంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్‌షా చేసిన

(మిగతా 2వ పేజీలో)

# శ్రీశైలం ప్రాజెక్టుకు భారీ వరద



నాగార్జునసాగర్: ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి భారీగా వరద కొనసాగుతోంది. శనివారం రాత్రి 7 గంటల సమయంలో జూరాల ప్రాజెక్టు నుంచి స్పిల్‌వే, విద్యుదుత్పత్తి ద్వారా 4,16,629, సుంకేసుల నుంచి 53,313, హంద్రీ నుంచి 250 మొత్తం 4,70,192 క్యూసెక్కుల నీటి ప్రవాహం శ్రీశైలంకు వస్తోంది. దీంతో శ్రీశైలం ప్రాజెక్టు పది గేట్లు ఒక్కొక్కటి 18 అడుగుల మేర ఎత్తి.. స్పిల్‌వే ద్వారా 4,19,314 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు విడుదల చేస్తున్నారు. మరోవైపు ఎడమగట్టు భూగర్భ కేంద్రంలో విద్యుదుత్పత్తి చేస్తూ 35,315, ఏపీ జెన్‌కో పరిధిలోని కుడిగట్టు కేంద్రంలో ఉత్పత్తి చేస్తూ 26,087.. మొత్తం 61,402 క్యూసెక్కుల నీటిని అదనంగా నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం శ్రీశైలం జలాశయంలో 881.7 అడుగుల వద్ద 197.4617 టీఎంసీల

(మిగతా 2వ పేజీలో)



## అధికారిక లాంఛనాలతో నేడు సురవరం అంతిమయాత్ర

### మఖ్దూంభవన్ నుంచి గాంధీ మెడికల్ కాలేజీ వరకు..

హైదరాబాద్/గచ్చిబౌలి: సీపీఐ అగ్రనేత సురవరం సుధాకర్‌రెడ్డి అంతిమయాత్ర ఆదివారం నిర్వహించనున్నారు. అమెరికా నుంచి ఆయన పెద్దకుమారుడు రావాల్సి ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. గచ్చిబౌలిలోని కేర్ ఆస్పత్రిలో పలువురు సీపీఐ జాతీయ, రాష్ట్ర నేతలు సుధాకర్‌రెడ్డికి నివాళులు అర్పించారు. శనివారం ఉదయం వారంతా ఆస్పత్రికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో

(మిగతా 2వ పేజీలో)



## సిరిసిల్ల నేతన్నలకు అండగా నిలవండి: కెటిఆర్

హైదరాబాద్ : సిరిసిల్ల నేతన్నలకు అండగా నిలవాలని కోరుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక భట్టి విక్రమార్కకు, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎంఎల్ఎ కెటిఆర్ లేఖ రాశారు. సిరిసిల్లలోని పవర్‌లూమ్ కార్మికులు ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని పేర్కొన్నారు. పవర్‌లూమ్ కార్మికులపై పడుతున్న రూ.35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలను మాఫీ చేసి, వారికి రావాల్సిన రూ. 101.77 కోట్ల విద్యుత్ సబ్సిడీని వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి

(మిగతా 2వ పేజీలో)



## వందేళ్ల ప్రణాళికతో హైడ్రా

### 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్

# ఇబ్బందైతే కొనకండి!

## చమురు ఉత్పత్తులపై ట్రంప్ సర్కార్‌కు తెగేసి చెప్పిన విదేశాంగ మంత్రి జైశంకర్

**స్వప్రయోజనాలతో కూడిన అధికారిక వ్యాపారం మీది!**

**మాది వ్యాపారమంటారా?**

**ట్రంప్ విదేశాంగ విధానం పూర్తిగా అగమ్యగోచరం**

**ముందు సొంతిల్లు దిద్దుకోండి అమెరికాకు పదునైన చురకలు**



న్యూఢిల్లీ: భారత్ నుంచి ముడి చమురు సహా పలు రకాల శుద్ధిచేసిన ఉత్పత్తులను కొనడం మీకు ఇబ్బంది అనుకుంటే అస్సలు కొనొద్దని ట్రంప్ సర్కార్‌కు భారత విదేశాగ మంత్రి జైశంకర్ తెగేసి చెప్పారు. ట్రంప్ పాలనాయంత్రాంగం అనుక్షణం స్వప్రయోజనాలతో వాణిజ్యంచేస్తూ భారత్ సైతం అదేపనిచేస్తుంటే తప్పుబట్టడం హాస్యాస్పదంగా ఉందని జైశంకర్ వ్యాఖ్యానించారు. పలుదేశాలపై ఎడాపెడా

(మిగతా 2వ పేజీలో)

వాయిస్ టుడే

ఆదివారం,
ఆగస్టు 24, 2025

# స్థానిక సంస్థల ఎన్నికలపై కమిటీ




సీఎం రేవంత్‌రెడ్డిలతో చర్చించిన అనంతరం టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ఈ కమిటీని అధికారికంగా ప్రకటించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, డి.శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్కలు ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారని, దేశంలోని న్యాయ నిపుణులు, పార్టీ నాయకులతో కమిటీ విస్తృతంగా చర్చించి ఈ నెల 26వ తేదీలోపు నివేదికను ఇస్తుందని మహేశ్‌గౌడ్ వెల్లడించారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ ద్వారా రాష్ట్రపతికి పంపిన బిల్లు ప్రకారం అధికారికంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించగలమా? లేదా పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించి ముందుకెళ్లాలా అనే అంశాలపై ఈ కమిటీ నివేదిక ఇవ్వనుంది.

### ఆరు ప్రధాన అంశాలే ఎజెండాగా భేటీ

సమావేశంలో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికలు, హైకోర్టు కోర్టు తీర్పు నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలు, ఈ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు గల ఆప్షన్లు, ఏఐసీసీ పిలుపు మేరకు ఓట్ చోరీ, గద్దీ చోడ్ ఉద్యమాన్ని రాష్ట్రంలో విస్తృతంగా చేపట్టడం, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహాలు, రాష్ట్రంలో యూరియా కొరత, రాజకీయ పరిణామాల గురించి చర్చించారు. సమావేశానికి ముందు ఏఐసీసీ చేపట్టిన ఓట్‌చోరీ ప్రచార లోగోను సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఇండియాకూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ఎంపిక చేయడం పట్ల సమావేశం హర్షం వ్యక్తం చేసింది. రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు బి.మహేశ్‌గౌడ్, సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, సీనియర్ మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, పార్టీ సీనియర్ నేతలు జానారెడ్డి, వీహెచ్, కేకే, జీవన్‌రెడ్డి, జగ్గారెడ్డి, మధుయాష్కీగౌడ్, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్‌లతోపాటు పలువురు మంత్రులు, పీఏసీ సభ్యులు పాల్గొన్నారు.

### లోతుగా చర్చించి నిర్ణయం తీసుకున్నాం: డిప్యూటీ సీఎం భట్టి

పీఏసీ భేటీ అనంతరం సీనియర్ మంత్రి ఉత్తమ్, మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్‌లతో కలిసి భట్టి విక్రమార్క విలేకరులతో మాట్లాడారు. బీసీలకు స్థానిక సంస్థలతోపాటు విద్య, ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ల కల్పన, 50 శాతం రిజర్వేషన్ల పరిమితి గురించి పీఏసీ లోతుగా చర్చించిందని చెప్పారు. సెప్టెంబర్ 31 వరకు స్థానిక ఎన్నికల నిర్వహణపై ఎలా ముందుకెళ్లాలన్న దానిపై సుదీర్ఘంగా పలువురు సభ్యుల అభిప్రాయాలను తీసుకున్నామన్నారు. బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో అధికారికంగా వెళ్లాలా... పార్టీ పరంగా వెళ్లాలా అనే అంశాలపై చర్చించడంతోపాటు, న్యాయ నిపుణుల సలహాలు తీసుకోవాలని, ఇందుకోసం కమిటీని నియమించాలని, ఈనెల 28వ తేదీలోపు కమిటీ నివేదిక ఇవ్వాలని పీఏసీ నిర్ణయించిందని చెప్పారు. కమిటీలో సభ్యులపై టీపీసీసీ అధ్యక్షుడు అధికారికంగా నిర్ణయం తీసుకుంటారన్నారు. న్యాయ నిపుణులతో కమిటీ చర్చించి పార్టీకి నివేదిక ఇచ్చిన అనంతరం కేబినెట్‌లో నిర్ణయం తీసుకొని స్థానిక ఎన్నికల విషయంలో ముందుకు వెళతామని స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన అన్ని రాజకీయ పార్టీలు జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతు తెలపాలని కోరుతూ పీఏసీలో తీర్మానించినట్టు వెల్లడించారు. దేశంలోని పౌరుల ఓటు హక్కును కాపాడడం, ఓట్ల చోరీని అరికట్టేందుకు బిహార్‌లో రాహుల్‌గాంధీ చేపట్టిన పాదయాత్రపై పీఏసీలో చర్చ జరిగిందని, ఆ పోరాటానికి పీఏసీ సంపూర్ణంగా మద్దతు తెలిపిందన్నారు. ఈనెల 26న పాదయాత్రకు సంఘీభావం తెలిపేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో మంత్రులు, పార్టీ ముఖ్య నేతలు వెళ్లనున్నట్టు చెప్పారు.

### విస్తృతంగా చర్చిస్తాం: మంత్రి ఉత్తమ్

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఇటు స్థానిక సంస్థల ఎన్నికలు, అటు విద్య, ఉద్యోగ రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల గురించి ఎలా ముందుకెళ్లాలన్న దానిపై మూడు ఆప్షన్లను పీఏసీ భేటీలో చర్చించామని చెప్పారు. ఈ విషయంలో విస్తృత స్థాయిలో పార్టీ నేతలతోపాటు న్యాయ నిపుణులతో మాట్లాడుతామని వెల్లడించారు. అభిషేక్ మనుసింఘ్వి, జస్టిస్ సుదర్శన్‌రెడ్డిలతోపాటు రాష్ట్ర అడ్వొకేట్ జనరల్‌లను అధికారికంగా అభిప్రాయం అడుగుతామని తెలిపారు.

### ఘన విజయానికి అవకాశం: పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్

టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి.మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాపాలన అద్భుతమైన ఫలితాలనిస్తోందని, జనహిత పాదయాత్రలో భాగంగా వెళ్లినప్పుడు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించే అవకాశం ఇప్పుడు పార్టీకి ఉందన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, పార్టీ గెలుపు కోసం ప్రణాళిక ప్రకారం ముందుకెళ్లాలని చెప్పారు.

### బీసీలకు మేలు జరగాల్సిందే: సీఎం రేవంత్

పీఏసీ సమావేశంలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో కేసీఆర్ తెచ్చిన చట్టం ప్రకారం ఒక్కశాతం కూడా అదనంగా బీసీలకు రిజర్వేషన్ రాదని, కానీ బీసీలకు మేలు జరగాలన్నదే తమ ఉద్దేశమని చెప్పారు. అందు కోసమే చట్టాన్ని సవరించి ఆర్డినెన్సు తెచ్చామని, ఆ ఆర్డినెన్సును గవర్నర్‌కు పంపితే ఆయన రాష్ట్రపతికి పంపారని చెప్పారు. రాష్ట్రపతికి పంపిన బిల్లులను 90 రోజుల్లో ఆమోదించాలన్న అంశంపై సుప్రీంకోర్టులో మన వాదనలను వినిపించేందుకు ఇద్దరు న్యాయవాదులను నియమించామని చెప్పారు. ఆ కేసులోనే రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్న బీసీ బిల్లు అంశం కూడా వస్తుందని, ప్రత్యేకంగా సుప్రీంకోర్టుకు వెళ్లే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని చెప్పారు. ఒకవేళ అలా వెళ్లే కేసు లిస్టు కావడానికే చాలా సమయం పడుతుందన్నారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ఎంపిక చేసినందుకుగాను మల్లికార్జున ఖర్గే, సోనియా, రాహుల్‌గాంధీలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈనెల 26న బిహార్‌లో రాహుల్‌గాంధీ నిర్వహిస్తున్న ఓట్‌చోరీ పాదయాత్రకు హాజరవుతానని, రాష్ట్రంలో కూడా ఓట్‌చోరీ ఉద్యమాన్ని విస్తృతంగా చేపట్టాలని సూచించారు. రాష్ట్రంలో యూరియా కొరతపై బీఆర్‌ఎస్, బీజేపీలు కలిసి డ్రామాలు ఆడుతున్నాయని, యూరియా ఇచ్చే పార్టీకే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతిస్తానని కేటీఆర్ చెప్పడంలోనే వారి తీరు అర్థమవుతోందన్నారు. యూరియా కోసం తాను నాలుగుసార్లు కేంద్ర మంత్రులు నడ్డా, అనుప్రియా పటేల్‌లను కలిశానని వెల్లడించారు.

# వందేళ్ల ప్రణాళికతో హైడ్రా

హైదరాబాద్ : హైడ్రా వందేళ్ళ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని.. భవిష్యత్తు తరాలకు నీటివనరులను, ప్ర భుత్వ ఆస్తులను అందించే దిశగా ప్రణాళికలను రూపొందించుకుని ముందుకుసాగుతుందని హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ చెప్పారు. హైడ్రా చర్యలు తాత్కాలిక ఫలితాలనిచ్చేవి కాదనీ, శాశ్వత పరిష్కారం చేస్తున్నదనీ, మనకు మన పూర్వికులు ఇచ్చిన సహజ సంపదను.. మనం భవిష్యత్తు తరాలకు అందించేట్టుగా చర్య లు తీసుకోవడం జరుగుతుందని రంగనాథ్ పేర్కొన్నారు. హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జర్నలిస్టుల యూనియన్ శనివారం నిర్వహించిన "మహానగర అభివృద్ధి ఆటంకాలు" అంశంపై 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో రంగనాథ్ మాట్లాడుతూ.. చెరువుల్లోకి ఈపాటికే వచ్చిన ని ర్మాణాలపై చర్యలు తీసుకోవడం లేదనీ, ఇప్పుడు చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్‌లలోకి కొత్తగా వస్తున్న నిర్మాణాలపై చర్య లు తప్పకుండా తీసుకుంటున్నామని తెలిపారు. ప్రస్తుతం చెరువు ఖాళీ ప్రాంతాల కు కంచెలు వేస్తూ చెరువులకు రక్షణ క ల్పిస్తూ.. ఇకముందు ఆక్రమణలు, అక్ర మ నిర్మాణాలు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ వెల్లడించారు. ప్రయోగాత్మకంగా ఆరు చెరువులను పునరుద్ధరిస్తున్నామని, దశల వారిగా మిగతా చెరువులను అభివృద్ధి పరుస్తామని, సిఎస్‌ఆర్ పద్దతిలో చాలా సంస్థలు ముందుకు వస్తున్నాయని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ఇప్పటి వరకు 900 చెరువులకుగానూ 135 చెరువులకు మాత్రమే ఫైనల్ నోటిఫికేషన్ జారీచేసి ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌ల హద్దులను నిర్ధారించడం జరిగిందని.. మిగతా చెరువులకు ఫైనల్ నోటిఫికేషన్ జారీచేసేందుకు శాస్త్రీయ, సాంకేతి క పద్దతులను అనుసరిస్తున్నామనీ, సర్వే ఆఫ్ ఇండియా,ఎన్‌ఆర్‌ఎస్‌సి, విల్లేజ్ మ్యాప్‌లు, రెవెన్యూ రికార్డుల నుండి స మాచారాన్ని సేకరిస్తున్నామని త్వరలోనే మిగతా చెరువులకుకూడా ఫైనల్ నోటిఫికేషన్ జారీచేస్తామని రంగనాథ్ వివరించారు. సల్కం చెరువులోని ఫాతిమా కళాశాలకు సంబంధించిన సమాచారాన్ని కూడా పూర్తిస్థాయిలో సేకరిస్తున్నామని, మల్లారెడ్డి, పల్లరాజేశ్వర్‌రెడ్డికి చెందిన కళాశాలలు ఉన్న నీటి వనరులకు సంబంధించిన పూర్తి వివరాలను అధికారికంగా తీసుకుంటున్నామని, ఆ సమాచారం మేరకు చర్యలు ఉంటాయని రంగనాథ్ ఓ ప్రశ్నకు బదులిచ్చారు. ఒక వర్గం వారికి మెప్పుగా.. మరో వర్గం వారికి తప్పుగా హైడ్రా వ్యవహరించడం లేదనీ, హైడ్రా చర్యలపై పలు రకాల విమర్శలు, ఆరోపణలు వస్తున్నాయనీ, అయినా.. చట్టం ప్రకారంగా నోటీసులు జారీచేస్తూ చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు. ప్రస్తుతం కూకట్‌పల్లి నల్లచెరువు పునరుద్ధరణ చూసిన స్థానికులు హైడ్రా తీసుకున్న నిర్ణయానికి మద్దతుగా నిలుస్తున్నారని రంగనాథ్ తెలిపారు. హైదరాబాద్లో వరదలు, మురుగునీటి సమస్యలు, చెరువుల కబ్జాలు, పర్యావరణ సమస్యలు వంటి క్లిష్ట అంశాల పరిష్కారానికి గత ఏడాది జూలైలో హైడ్రా అనే ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేసిందని కమిషనర్ రంగనాథ్ చెప్పారు. అకాల వర్షాల సమయంలో ముందస్తు చర్యలు చేపట్టడం, పర్యావరణ పరిరక్షణ, చెరువులు –నాలాలను రక్షించడం హైడ్రా ప్రధాన లక్ష్యమని కమిషనర్ చెప్పారు. నాలాల్లో వేలాది ట్రక్కుల పూడికతీత పనులు చేశామన్నారు. సిబ్బంది చేతనే మ్యాన్ హెూల్స్, నాలాలు క్లీన్ చేయించాం.

# ఇబ్బందైతే కొనకండి!

పన్నుల పిడిగుద్దులు కురిపించే ట్రంప్ అవలంభించే విదేశాంగ విధానం పూర్తిగా అగమ్యగోచరంగా తయారైందని ఎద్దేవాచేశారు. ఢిల్లీలో జరుగుతున్న 'వరల్డ్ లీడర్స్ ఫోరమ్'లో ఆయన అతిథిగా పాల్గొని పలు అంశాలపై నిర్మొహమాటంగా మాట్లాడారు. "మా సరుకు కొనాలని మీపై ఒత్తడి చేయట్లేదు కదా. మీరు భారతీయ చమురు ఉత్పత్తులను కొనకపోతే వేరే దేశాలు కొంటాయి. సరు కులను యూరప్ అమ్ముతుంది. అమెరికా కూడా అమ్ముతుంది. భారత్ సైతం అమ్ముతుంది. మావి వద్దనుకుంటే, సమస్య అనుకుంటే కొనకుంటే సరిపోతుంది కదా"అని జైశంకర్ వ్యాఖ్యానించారు.'అమెరికా సంప్రదాయక విదేశాంగ విధానానికి ట్రంప్ తిలోదకాలిచ్చారు. ఏ దేశం గురించి ఆయన ఏం అనుకుంటున్నారో ఎవ్వరికీ తెలీదు. అసలు ట్రంప్ సారథ్యంలో అమెరికా విదేశాంగ విధానం అగమ్యగోచరంగా, అధ్వానంగా తయారైంది. ఇలాంటి విదేశాంగ విధానాన్ని, ఇంత బాహాటంగా అమలుచేసిన అమెరికా అధ్యక్షుడిని ప్రపంచం కనీవినీ ఎరుగదు. సొంత వ్యాపారం, వాణిజ్యం పెంచుకోవడంపైనే ట్రంప్ సర్కార్ దృష్టిపెడుతుందని అందరూ అంటారు. మరి అలాంటప్పుడు భారత్ వంటి దేశాలు రష్యా వంటి దేశాలతో వాణిజ్యం చేస్తుంటే మీకొచ్చిన ఇబ్బంది ఏంటి?. మీరు చేస్తున్న పనిని వేరొకరు చేయొద్దనడం హాస్యాస్పదం. సొంతింటిని గాలికొదిలేసి పక్కింట్లో ఏం జరుగుతుందా అని ట్రంప్ యంత్రాంగం తొంగి చూస్తుంటే నవ్వొస్తోంది. ముందు మీ ఇంటిని చక్కదిద్దుకోండి"అని ట్రంప్‌కు జైశంకర్ చురకటించారు.

# అధికారిక లాంఛనాలతో నేడు సురవరం అంతిమయాత్ర

సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా, సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ, మాజీ ఎంపీ సయ్యద్ అజీజ్‌పాషా, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి, జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి, తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి నరసింహ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఛాయాదేవి పాల్గొన్నారు. మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఇతర బీఆర్‌ఎస్ నేతలు సురవరం కుటుంబసభ్యులను ఖాజాగూడలోని గ్రీన్‌గ్రేస్ అపార్ట్‌మెంట్స్‌లో కలిసి పరామర్శించారు. ఆయన్ను కలిసిన సందర్భాలను గుర్తు చేసుకున్నారు. మాజీ ఎంపీ కేవీపీ.రామచందర్‌రావు కూడా సురవరం కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆదివారం ఉదయం 9 గంటలకు కేర్ ఆస్పత్రి నుంచి సురవరం భౌతిక కాయాన్ని సీపీఐ రాష్ట్ర కార్యాలయమైన మఖ్దూంభవన్‌కు తరలిస్తారు. ప్రజల సందర్శనార్థం అక్కడే ఉంచుతారు. సాయంత్రం అక్కడి నుంచే సురవరం అంతిమయాత్ర గాంధీమెడికల్ కాలేజీ వరకు సాగుతుంది. వైద్య పరీక్షల నిమిత్తం గాంధీ మెడికల్ కాలేజీకి సురవరం భౌతిక కాయాన్ని అప్పగిస్తారు. ఇప్పటికే ఆయన కళ్లను ఎల్‌వీప్రసాద్ కంటి ఆస్పత్రికి ఇచ్చారు. సురవరం అంతిమయాత్రకు ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో ఏర్పాట్లు చేస్తోంది.

### నేడు నివాళులు అర్పించనున్న సీఎం రేవంత్‌రెడ్డి

ఆదివారం ఉదయం 10 గంటలకు మఖ్దూమ్‌భవన్‌కు చేరుకొని సురవరం సుధాకర్‌రెడ్డి భౌతిక కాయం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి నివాళులు అర్పిస్తారు. సీఎంతోపాటు పలువురు మంత్రులు కూడా పాల్గొంటారు. సురవరం సుధాకర్‌రెడ్డి మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగిస్తున్నదని సీపీఎం సీనియర్ నేత పాటూరి రామయ్య ఆవేదన వ్యక్తం చేశారు.

### అణగారిన వర్గాల కోసం తపించిన నేత సురవరం

అణగారిన వర్గాల కోసం అనేక సామాజిక ఉద్యమాలు నిర్వహించి, జీవితాంతం పేదల కోసం పరితపించిన మహనీయుడు సురవరం సుధాకర్‌రెడ్డి అని సీపీఐ నేతలు కొనియాడారు. మఖ్దూంభవన్‌లో సురవరం చిత్రపటానికి ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, నేతలు చాడ వెంకట్‌రెడ్డి, కూనంనేని సాంబశివరావు, తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, ఈటీ.నరసింహ తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

### సురవరం మృతిపట్ల పలువురి సంతాపం

హైదరాబాద్: సురవరం సుధాకరరెడ్డి మృతిపట్ల కేంద్రమంత్రులు జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు తదితరులు సంతాపం తెలిపారు. సౌమ్యుడు, మృదుస్వభావి, పీడిత వర్గాల అభివృద్ధి కోసం తుది శ్వాస వరకు పనిచేసిన నాయకుడు సురవరం అని కిషన్‌రెడ్డి కొనియాడారు. సుధాకరరెడ్డి మరణం తెలుగు ప్రజలకు తీరనిలోటని బండి సంజయ్, బండారు దత్తాత్రేయ, ఎన్.రాంచందర్‌రావు పేర్కొన్నారు. సురవరం సుధాకర్‌రెడ్డి కమ్యూనిస్టు వేగుచుక్క అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి కొనియాడారు. సురవరం బలహీనవర్గాల హక్కులకోసం అవిశ్రాంతంగా పోరాడారని ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ పేర్కొన్నారు. మతోన్మాదం పెరిగిపోతున్న ఈ తరుణంలో సురవరం మృతి వామపక్ష ఉద్యమాలకు, ప్రజాస్వామ్య హక్కులకు తీరని నష్టమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ విచారం వ్యక్తం చేశారు.

# శ్రీశైలం ప్రాజెక్టుకు భారీ వరద

నీటి నిల్వ ఉంది. 24 గంటల వ్యవధిలో పోతిరెడ్డిపాడు ద్వారా 30,000, హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 2,818, ఎంజీకేఎల్‌ఐ ద్వారా 800 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఎడమగట్టు భూగర్భ కేంద్రంలో 16.480 మిలియన్ యూనిట్లు, కుడిగట్టు కేంద్రంలో 13.750 మిలియన్ యూనిట్లు ఉత్పత్తి చేశారు. కాగా, నాగార్జున సాగర్ ప్రాజెక్టు 26 క్రస్ట్‌గేట్ల ద్వారా స్పిల్‌వే మీదుగా 3,61,322 క్యూసెక్కులు, విద్యుదుత్పాదనతో 33,414 క్యూసెక్కులు మొత్తం 3,94,736 క్యూసెక్కుల వరద నీటిని అధికారులు దిగువ కృష్ణా నదిలోకి విడుదల చేస్తున్నారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేలకు నోటీసులు

స్పీకర్‌తోపాటు శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ ముదిరాజ్, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ నరసింహాచార్యులుతోపాటు పలువురు అసెంబ్లీ అధికారులు ఈ బృందంలో ఉన్నారు. 1925లో భారతదేశ సెంట్రల్ లేజిస్లేటివ్ అసెంబ్లీకి స్పీకర్‌గా ఎన్నికైన మొదటి భారతీయుడు విఠల్ బాయి పటేల్ బాధ్యతలు స్వీకరించి వందేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఆగస్టు 24, 25 తేదీల్లో ఢిల్లీలో స్పీకర్ల సదస్సును నిర్వహిస్తున్నారు. ఇటీవలే కంటి శస్త్ర చికిత్స చేయించుకున్న శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఈ భేటీకి హాజరుకావడం లేదని మండలి వర్గాలు చెప్పాయి.

# యూరియాపై ఆందోళన వద్దు

యాజమాన్యం, వ్యవసాయ, పరిశ్రమల శాఖల ఉన్నతాధికారులతో శనివారం సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా ఆర్‌ఎఫ్‌సీఎల్‌లో ఉత్పత్తి నిలిచిపోవడానికి గల కారణాలపై మంత్రులు ఆరా తీశారు. ఈ సీజన్‌లో 145 రోజుల్లో 40 రోజులు మాత్రమే ప్లాంట్ పనిచేయడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తరచూ ఇలాంటి పరిస్థితులు తలెత్తుతుంటే శాశ్వత చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ఆర్‌ఎఫ్‌సీఎల్ సీఈవో అలోక్ సింఘాల్‌ను మంత్రులు ప్రశ్నించారు. 'మిమ్మల్ని మేం కేవలం వ్యాపారవేత్తలుగా మాత్రమే చూడటం లేదు. రాష్ట్రాభివృద్ధిలో మాతో కలిసి నడిచే భాగస్వామిగా చూస్తున్నాం'అని స్పష్టం చేశారు. ప్లాంట్ పునరుద్ధరణకు రూపొందించిన యాక్షన్ ప్లాన్‌ను సమీక్షించి మార్గనిర్దేశం చేశారు. ఇతర రాష్ట్రాల మాదిరిగానే తెలంగాణను చూడొద్దన్నారు. రామగుండంలో ఉత్పత్తి ప్రారంభమయ్యే వరకు ఆర్‌ఎఫ్‌సీఎల్ మాతృసంస్థ ఎన్‌ఎఫ్‌ఎల్‌కు సంబంధించిన ఇతర ప్లాంట్ల నుంచి తెలంగాణకు ప్రతీరోజు ఒక రేకు యూరియాను సరఫరా చేసేలా చొరవ చూపాలని కోరారు. ఈ విషయంలో మీకేమైనా ఇబ్బందులుంటే కేంద్రంతో మాట్లాడి పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. సమీక్షలో స్పెషల్ సీఎస్ సంజయ్‌కుమార్, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, ఆర్‌ఎఫ్‌సీఎల్ యూనిట్ హెడ్, జీఎం రాజీవ్ పాల్గొన్నారు.

# ఆ తీర్పు నా ఒక్కడిది కాదు

విమర్శలపై విపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్‌రెడ్డి విభేదించారు. శనివారం పీటీఐకిచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు అంశాలపై సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. "సిద్ధాంతాలకు అతీతంగా ప్రజలందరి ప్రాణాలు, ఆస్తులు కాపాడే హెూం మంత్రి అమిత్ షాతో నేరుగా వాగ్వాదం పెట్టుకోదల్చుకోలేదు. 2011 డిసెంబర్‌లో సల్వాజుడుంను వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వగా ఆ తీర్పు కాపీని నేనే రాశాను. కానీ ఆ అభిప్రాయం నాది కాదు. అది సుప్రీంకోర్టు అభిప్రాయం. తీర్పు పూర్తిపాఠం అమిత్ షా చదవి ఉండకపోవచ్చు. అందుకే ఆయన నన్ను విమర్శిస్తున్నారు. 40 పేజీల ఆ తీర్పు మొత్తాన్నీ చదివితే సుప్రీంకోర్టు తీర్పు సారాంశం ఆయనకు ఖచ్చితంగా అవగతమవుతుంది. ఇంతకు మించి నేనేమీ చెప్పదల్చుకోలేదు. ఇంతటితో ఈ అంశంపై చర్చ ముగిస్తే బాగుంటుంది"అని సుదర్శన్ రెడ్డి వ్యాఖ్యానించారు. నక్సలిజాన్ని అంతంచేయాలనే ఏకైక లక్ష్యంతో ఆనాటి ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం గిరిజన యువతకు తుపాకులిచ్చి సల్వా జుడుం(కోయ కమెండోలు) పేరితో సాయుధ వ్యవస్థను అమలుచేయగా, ఇది చట్టవిరుద్ధమని ఈ సాయుధ పౌర మిలటరీ వ్యవస్థను వెంటనే నిర్వీర్యంచేయాలని సుప్రీంకోర్టు ఆనాడు చరిత్రాత్మక తీర్పు చెప్పింది. ఈ ధర్మాసనంలో జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఉన్నారు. దీంతో నక్సలిజం పట్ల సుదర్శన్ రెడ్డికి సానుభూతి ఉందని, అందుకే అలా తీర్పిచ్చారని అమిత్ షా శుక్రవారం ఆరోపించడం తెల్సిందే. "రాజ్యాంగం సవాళ్లను ఎదుర్కొంటోంది. సవాళ్లతో సతమతమవుతున్న ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తా. పార్లమెంట్‌లో సభ్యుల నిరసన కారణంగా సభా కార్యకలాపాలకు తరచూ అంతరాయం కలగడం సహజం. నిరసన అనేది అత్యావశ్యకం. కానీ అదే పనిగా నిరసన తెలపడం అనేది సమస్యాత్మకంగా మారుతుంది. గతంలో వాణిజ్యలోటు గురించి జనం మాట్లాడుకునేవాళ్లు. ఇప్పుడు మన ప్రజాస్వామ్యంలో సైతం లోటు కన్పిస్తోంది. మొదట్నుంచీ భారత్ రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్యంగా పరిఢవిల్లినప్పటికీ నేడు కొత్త సవాళ్లను ఎదుర్కొంటోంది. ఇలాంటి సందర్భాల్లో రాజ్యాంగంపై దాడి అనే అంశంపై ఖచ్చితంగా చర్చించాల్సిందే. ప్రజాస్వామ్యం అంటే వ్యక్తుల మధ్య పోటీ కాదు. సిద్ధాంతాల మధ్య పోటీ మాత్రమే. ఎప్పుడైనా సరే ప్రభుత్వం, విపక్షం మధ్య సఖ్యత చెడిపోకూడదు. జాతి ప్రయోజనాల దృష్ట్యా అది చాలా ముఖ్యం. విపక్షాలు ఏకగ్రీవంగా ఉపరాష్ట్రపతి అభ్యర్థిని ఎన్నుకోవడం నిజంగా నాకు దక్కిన గొప్ప గౌరవం. నా ఎంపిక అనేది మూడు అంశాలను స్పష్టంచేస్తుంది. ఒకటి వైవిధ్యం. విపక్షంలోని వివిధ పార్టీలు నన్ను ఎన్నుకున్నాయి. రెండో ఏకగ్రీవ ఎన్నిక. ఇక మూడోది దీటైన ఓటింగ్ సామర్థ్యం. ఒకరంగా విశ్లేషిస్తే దేశ జనాభాలో దాదాపు 63 శాతం జనాభాకు ఈ పార్టీలు ప్రాతినిధ్యంవహిస్తున్నాయి. ఇంతకుమించిన గౌరవం ఏముంటుంది"అని ఆయన సంతృప్తి వ్యక్తంచేశారు. "ఉపరాష్ట్రపతి పదవికి దేశంలో ఎలాంటి పోటీ లేకుండా ఎకగ్రీవంగా ఎన్నిక పూర్తవ్వాలి. కానీ రాజకీయాల్లో విబేధాలు సహజం. అందుకే అధికార, విపక్షాల మధ్య ఇలా పోటీ అనివార్యమైంది"అని అన్నారు. "కులగణనకు మద్దతిస్తా. ఎందుకంటే ఎవరైతే వెనుకబడ్డారో, అభ్యున్నతికి నోచుకోలేదో వాళ్లను గుర్తించి ఎదిగేందుకు సాయపడాలంటే కులగణన చేయాల్సిందే"అని ఆయన వ్యాఖ్యానించారు.

# సిరిసిల్ల నేతన్నలకు అండగా నిలవండి: కెటిఆర్

చేశారు. సిరిసిల్ల ప్రాంతం పవర్‌లూమ్ పరిశ్రమకు ప్రసిద్ధి చెందిందని, అక్కడ సుమారు 25 వేల పవర్‌లూమ్‌లు నడుస్తున్నాయని కెటిఆర్ లేఖలో వివరించారు. మారిన మార్కెట్ పరిస్థితులతో బతకలేక ఆత్మహత్యలే శరణ్యం అనుకున్న సిరిసిల్ల నేతన్నల తలరాత మార్చేందుకు తమ హయాంలో బతుకమ్మ చీరల పథకం తీసుకొచ్చామని అన్నారు. బతుకమ్మ చీరల ఆర్డర్‌తో సిరిసిల్ల నేతన్నలకు చేతినిండా పని దొరకడంతో పాటు స్థిరమైన ఆదాయం లభించిందని తెలిపారు. అయితే ప్రస్తుతం పవర్ లూమ్ యూనిట్లు ఎదుర్కొంటున్న సమస్యలు కార్మికులను తిరిగి ఆత్మహత్యల వైపు నెడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కుటీర పరిశ్రమల కేటగిరీ కింద 50 శాతం విద్యుత్ టారిఫ్ సబ్సిడీ పొందుతున్న యూనిట్లు, అవగాహన లోపంతో ఎస్‌ఎస్‌ఐ యూనిట్లుగా మారడంతో ఇండస్ట్రీ- 3 కేటగిరీ కిందకు వచ్చాయని కెటిఆర్ వివరించారు. ఈ క్రమంలో హైకోర్టు ఆదేశాల మేరకు 127 ఎస్‌ఎస్‌ఐ యూనిట్లకు, అలాగే 191 ఇతర యూనిట్లకు మొత్తం రూ. 35.48 కోట్లు బ్యాక్ బిల్లింగ్ బకాయిలు పడ్డాయని తెలిపారు. ఈ భారీ మొత్తాన్ని చెల్లించే స్థితిలో కార్మికులు లేరని, ఫలితంగా వారికి పవర్ లూమ్స్ నడపడం కష్టంగా మారిందన్నారు. పవర్ లూమ్స్‌కు ప్రభుత్వం నుండి రావాల్సిన రూ.101.77 కోట్ల సబ్సిడీ విడుదల కాకపోవడంతో, సిరిసిల్ల కో-ఆపరేటివ్ ఎలక్ట్రిక్ సప్లై సొసైటీ(సెస్) తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని తెలిపారు. టీజీఎన్‌పీడీసీఎల్‌కు చెల్లించాల్సిన విద్యుత్ కొనుగోలు ఖర్చులను కూడా చెల్లించలేకపోతున్నదని వివరించారు. నేత కార్మికులను ఆదుకోవడానికి, వారి జీవనోపాధిని కాపాడటానికి ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. బకాయిలను మాఫీ చేసి, సబ్సిడీలను విడుదల చేసి నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు కెటిఆర్ విజ్ఞప్తి చేశారు.

# బీసీల సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయండి

## బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం



హైదరాబాద్, ఆగస్టు 23: చట్టపరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే అధికార కాంగ్రెస్ పార్టీకి బీసీలు తగిన గుణపాఠం చెబుతారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం హెచ్చరించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఈనెల 25వ తేదీన హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద చేపట్టనున్న సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం కాచిగూడలో ఏర్పాటుచేసిన సమావేశంలో సత్యాగ్రహ దీక్ష వాల్ పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం గుజ్జ సత్యం మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముందుకువెళ్లాలని సూచించారు. ప్రభుత్వం ఘర్షణ పద్దతిలో కాకుండా ప్రత్యామ్నాయ పద్ధతి ఆలోచించి రిజర్వేషన్లను పెంచే న్యాయమార్గాన్ని ఆలోచించాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించి ధర్నాలు చేస్తే సరిపోదని అన్నారు.,బిసి సంఘాలు, ప్రజా సంఘాలు చేయవలసిన ధర్నా, ఆందోళన కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం చేపట్టడం సరికాదన్నారు. బిసి రిజర్వేషన్ల సాధన కోసం కేంద్రంతో సానుకూలంగా ఉండి అఖిల పక్షంతో, అన్ని రాజకీయ పార్టీలతో మాట్లాడి పరిష్కారించి సాధించాలన్నారు. బీసీ రిజర్వేషన్లపై వివిధ రాజకీయ పార్టీలు, బీసీ సంఘాలు, కుల సంఘాలతో కూడిన అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వంతో చర్చించి రిజర్వేషన్లు అమలయ్యే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ప్రధాని మోదీని కలిసి రిజర్వేషన్లు అమలయ్యే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం , బీసీ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ రఘురాం నేత, నీలం వెంకటేష్ , సి. రాజేందర్ , అనంతయ్య , వేముల రామకృష్ణ, రాజు నేత చెరకు మణికంఠ, పెద్ది జగదీష్, వాణి రెడ్డి, జెల్ల నరేందర్, శివ కుమార్ యాదవ్, నరేష్ గౌడ్, లింగయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.




## 42% బిసి రిజర్వేషన్లకు పార్లమెంట్‌లో చట్టం చేయాలి

### విశ్రాంత ఐఏఎస్ అధికారి చిరంజీవుల

సికింద్రాబాద్, ఆగస్టు 23 (వాయిస్ టుడే ప్రతినిధి): విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బిసి కులాల ప్రజలకు 42% రిజర్వేషన్ల అమలుకు పార్లమెంట్ లో చట్టం చేయాలని విశ్రాంత ఐఏఎస్ అధికారి చిరంజీవులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఇందిరా పార్క్ వద్ద గల ధర్మచౌక్ లో బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (బిఎల్ఎఫ్) రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కె.పర్వతాలు అద్యక్షతన ధర్నా చేపట్టారు. ఈ ధర్నా కు ముఖ్య అతిథిగా విశ్రాంత ఐఏఎస్ అధికారి చిరంజీవులు హాజరై మాట్లాడారు. తమిళనాడు తరహాలో రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్ లో చేర్చి బిసి రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. బిఎల్ఎఫ్ చైర్మన్ నల్లా సూర్యప్రకాష్, రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్, గాదగోని రవి, నూనె వెంకటస్వామి లు మాట్లాడుతూ.. బిసి రిజర్వేషన్ల కోసం బిసిలు, ఎస్సీ, ఎస్టీ లతో ఐక్య పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. బిసి కులాల ప్రజలకు విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లకు మద్దతు ఇవ్వని రాజకీయ పార్టీలను బిసిలు రాజకీయంగా బహిష్కరించాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో బహుజన ఎమ్మెల్యే, మంత్రి రాజ్యాధికారం లక్ష్యంగా ఉద్యమించినప్పుడే బిసిలకు విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో సమాన వాటా పంపిణీ జరుగుతుందన్నారు. భూమిలో సైతం వాటా పంపిణీ జరగాలని అన్నారు. బీసీ కులాల ప్రజలకు రిజర్వేషన్లు అమలు జరిగే వరకు గ్రామీణ ప్రాంతాల వరకు విస్తరించి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్. సిద్ధి రాములు, సబ్బని లత, వస్కుల మట్టయ్య, బి.సి ఉద్యమ నాయకులు నేతాజీ, బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ వనం సుధాకర్, కే గోపాల్, వడ్ల సాయి కృష్ణ, మాస్ సావిత్రి లు, వివిధ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## హైడ్రాతో వందేళ్ల భవిష్యత్తు

### ఏడాదిలో చెరువులు, నాలాల హద్దుల నిర్ధారణ

### 'మీట్ ది ప్రెస్'లో హైడ్రా కమిషనర్ ఏ.వి.రంగనాథ్



హైదరాబాద్: ఏడాది కాలంలో హైడ్రా..."మహానగర అభివృద్ధి – ఆటంకాలు" అనే అంశంపై, హైడ్రా కమిషనర్ ఏ.వి.రంగనాథ్ IPSతో శనివారం నాడు బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) "మీట్ – ది – ప్రెస్" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. నగరంలోని చెరువుల వద్ద బోరుబావుల నీటిలో పాదరసం, కాడ్మియం వంటి హానికర పదార్థాలను గుర్తించామని, కలుషిత నీటితో పండించే ఆహార ధాన్యంలో జాతీయ పోషకాహార సంస్థ క్యాన్సర్ కారకాలను గుర్తించిందని హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్ ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి రుగ్మతలను కట్టడి చేస్తూ..భావితరాలకు వందేళ్లపాటు సమస్య రాకుండా చూసేందుకు హైడ్రా పని చేస్తోందని స్పష్టం చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన 'మీట్ ది ప్రెస్'లో రంగనాథ్ మాట్లాడారు. పర్యావరణం, ప్రజల పట్ల సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టమైన వైఖరితో ముందుకెళ్తున్నారని, త్వరలోనే ప్లాస్టిక్ నిషేధాన్ని అమలు చేయబోతున్నారని రంగనాథ్ తెలిపారు. 'హైడ్రా ఏర్పాటైన మొదటి రెండు నెలల్లో జరిపిన కూల్చివేతల విషయంలో కొన్ని తప్పులు జరిగాయి. భూ యజమానులకు నోటీసులు ఇచ్చి ఆక్రమణలు కూల్చాం. అద్దెకు ఉంటున్న వారు నష్టపోయారు. ఆ తర్వాత నుంచి కిరాయిదారులకూ నోటీసులు ఇస్తున్నాం. ఖాళీ చేసేందుకు సమయం ఇస్తున్నాం" అని రంగనాథ్ తెలిపారు. హైదరాబాద్‌లో వాతావరణ మార్పులు వేగంగా మారుతున్నాయన్నారు. ఇటీవల భారీ వర్షాలు ఉంటాయని అధికార యంత్రాంగం అప్రమత్తమైందని, కానీ పెద్ద వాన కురవలేదన్నారు. కచ్చితత్వం పెరగాలంటే ఆటోమెటిక్ వెదర్ స్టేషన్స్ పెరగాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు అమీర్‌పేట అంబేద్కర్‌నగర్ బస్తీల ముంపు సమస్యను తగ్గించాలని నిర్ణయించామని తెలిపారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ ఈ కార్యక్రమానికి మోడరేటర్‌గా వ్యవహరించగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ స్వాగతం పలికారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి ప్రారంభోపన్యాసం చేసారు. ఐజేయు స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్, జాతీయ కార్యదర్శి వై. నరేందర్ రెడ్డి, టీ యూ డబ్ ల్యూ జే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్హారి రాములు, రాష్ట్ర కార్యదర్శి వరకాల యాదగిరి, కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాజేష్, హెచ్.యూ.జే అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్, కార్యదర్శి హమీద్ షౌకత్, రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు, ప్రధాన కార్యదర్శి అశోక్ తదితరులు హాజరయ్యారు.

# మానసిక రోగుల సంరక్షకుల పట్ల నిర్లక్ష్యం తగదు

### ప్రభుత్వం దీర్ఘకాలిక సహాయక చర్యలు చేపట్టాలి

### ఆస్మిక కేర్ గివర్ సంఘం




సికింద్రాబాద్, ఆగస్టు 23 (వాయిస్ టుడే ప్రతినిధి): మానసిక రోగుల సంరక్షకుల వయసు పెరిగే కొద్దీ, శరీరం సహకరించక మానసిక రోగుల భవిష్యత్తు సంరక్షణ పట్ల ఆందోళన చెందుతున్నామని, తక్షణమే ప్రభుత్వం స్పందించి మానసిక రోగుల పట్ల, సంరక్షకుల పట్ల అత్యవసర దీర్ఘకాలిక సహాయక చర్యలు చేపట్టాలని అస్మిక కేర్ గివర్ సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు శనివారం ఇందిరా పార్క్ వద్దగల ధర్నా చౌక్ లో ఆస్మిక కేర్ గివర్ సంఘం ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ రామ్మోహన్ రావు అధ్యక్షతన మానసిక రోగుల సంరక్షకులు విజ్ఞప్తి తో కూడిన నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కె.సుజా వతి, డా.నిర్మల, జయానంద్ లు హాజరై మాట్లాడారు. మానసిక రోగులకు మార్గదర్శకాలు విధి విధానాలు ఉన్నప్పటికీ అనేక సమస్యలు పరిష్కారం కాని పరిస్థితిలో ఉన్నాయని ఆవేదన వెలిబుచ్చారు. వికలాంగుల సర్టిఫికెట్లు యూడిఐడి జారీ ప్రక్రియను సరళీకరించాలనీ, రోగులకు అత్యవసర వైద్య సహాయం కొరకై 108 అంబులెన్స్ లో కొన్నింటిని 108 %వీ% గా మార్చి శిక్షణ పొందిన సిబ్బందితో, దూకుడుగా ప్రవర్తించే రోగులను సురక్షితంగా ఆసుపత్రికి తరలించే సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కొన్ని బీమా కంపెనీలు భీమా నియంత్రణ సంస్థ మార్గదర్శకాలు ఉల్లంఘిస్తూ భీమా కవరేజీ ని నిరాకరిస్తున్నాయని, భీమా కవరేజ్ చేసిన కొన్ని సంస్థలు క్లైములు పట్ల నిర్లక్ష్యం వహిస్తూ కాలయాపన చేస్తున్నాయని మానసిక రోగుల పట్ల వివక్ష చూపుతున్నాయని ప్రభుత్వాలు జోక్యం చేసుకొని సరిదిద్దాలన్నారు. 70 సం. పైబడిన సంరక్షకుల కు ఆరోగ్య భీమా పథకాలు అందించాలనీ కోరారు. మానసిక ఆరోగ్య వ్యవస్థను నిలబెట్టే సంరక్ష కులకు మానసిక ఆరోగ్యాన్ని శారీరక ఆరోగ్యంతో సమానంగా పరిగణించే విధాన మార్పులు చేయాలని విజ్ఞప్తి చేశారు. తాము నిరసన తెలియజేయడం కోసం రాలేదని రోగుల కుటుంబాలు, సంరక్షకులు భవిష్యత్తు కోసం సృజనాత్మక మార్పు కోరుతున్నామని విజ్ఞప్తి చేయడాని కే ఈ ధర్నా చేపట్టామని తెలియజేశారు. తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కేర్ గివర్ సంఘం వైస్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, రఫత్ రజియా, శ్రీకాంత్, భైరవ ప్రసాద్ ల తోపాటు గా మానసిక రోగులు, వారి సంరక్షకులు, తదితరులు పాల్గొన్నారు.



## షేక్‌పేట్ కాలనీ వాసులతో కలిసి సమస్యలు తెలుసుకుంటున్న సీ ఎన్ రెడ్డి

లిజూబ్లీహిల్స్ 23 ఆగస్ట్ (వాయిస్ టుడే) : షేక్‌పేట్ డివిజన్ కాలనీ వాసులతో సమావేశం అయినా కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి .లి గుల్షన్ హౌస్ కాలనీ, విరాట్ నగర్, జానకి నగర్ కాలనీ వాసులతో సమావేశం వారితో కలిసి స్థానిక సమస్య లపై చర్చించిన కార్పొరేటర్ సీ ఎన్ రెడ్డి ....ఈ కార్యక్రమం లో గుల్షన్ హౌస్ ప్రెసిడెంట్ ఫయుమ్ వైస్ ప్రెసిడెంట్ మోసిన్ , విరాట్ నగర్ ప్రెసిడెంట్ బాబురావు, యూత్ ప్రెసిడెంట్ నరేష్, జానకి నగర్ ప్రెసిడెంట్ ఖాజా, వైస్ ప్రెసిడెంట్ అతిఫ్, మరియ మహబూబ్, హనీఫ్, అమిర్, ఆయుమ్, మక్బుల్, కబీర్, బిలాల్ మరియు ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ప్రజల సమస్యలను తెలుసుకొని పనులు చేయిస్తున్న చైర్మన్ మువ్వ విజయ్ బాబు

జూబ్లీహిల్స్ 23 ఆగస్ట్ (వాయిస్ టుడే ): బోరబండ డివిజన్, స్వరాజ్ నగర్ లో పలు సమస్యల పూర్తి చేయిస్తున్న కాంగ్రెస్ పార్టీ.. రాబోయే ఉపఎన్నిక సందర్భంగా... బోరబండ కార్పొరేటర్ సతీమణి మహిళా అధ్యక్షురాలు హబీబా సుల్తానా తో కలిసి తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయ్ బాబు , బోరబండ డివిజన్ లోని స్వరాజ్ నగర్ లోని చెత్త చెదారం, మురికి కుప్పలు మరియు పారిశుద్ధ పనులు వెంటనే చేయించడం జరిగింది..అదేవిధంగా రాబోయే ఉప ఎన్నిక దృష్ట్యా బూత్ స్థాయి నాయకులకు దిశ నిర్దేశం చేయడం జరిగింది.. ఈ కార్య క్రమంలో పలు డివిజన్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ కార్య కర్తలు, బూత్ స్థాయి నాయకులు మరియు స్వరాజ్ నగర్ బస్తీ పెద్దలు పాల్గొన్నారు.



## హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ సమావేశం

హైదరాబాద్ 23 ఆగస్ట్ (వాయిస్ టుడే) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమీర్పేట్ పలు ప్రాంతాల్లో పర్యటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా శనివారం సోమాజిగూడ డివిజన్ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ జిహెచ్ఎంసి సిబ్బంది హైడ్రా కమిషనర్ రంగనాథ్ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ... ప్రతి యొక్క సమస్యను వీలైనంత త్వరగా పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు.

## 6 నిమిషాల్లోనే 'ఖజానా' దోపిడీ

### ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితుల అరెస్ట్

### మరో ముగ్గురి కోసం గాలింపు



హైదరాబాద్: పక్కా ప్రణాళిక ప్రకారం బిహార్ దొంగల ముఠా ఖజానా జ్యువెలరీ దుకాణంలో దోపిడీకి పాల్పడినట్టు సైబరాబాద్ సీపీ అవినాశ్‌మహంతి తెలిపారు. ఈ నెల 12న చందానగర్‌లోని ఖజానా జ్యువెలరీలో దోపిడికీ పాల్పడిన ముఠాలోని మరో ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితులు ప్రిన్స్ కుమార్ భారతి, రోహిత్ కుమార్ రజాక్‌ను చందానగర్, రాజేంద్రనగర్ సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. సైబరాబాద్ పోలీసు కమిషనరేట్‌లో శనివారం మాదాపూర్ డీసీపీ వినీత్, ఎస్‌వోటీ డీసీపీ శోభన్‌కుమార్, క్రైమ్స్ డీసీపీ ముత్యంరెడ్డి, ఇన్‌స్పెక్టర్ రాజేశ్‌లతో కలిసి సీపీ అవినాశ్ మహంతి మీడియాకు వివరాలు వెల్లడించారు. బిహార్‌లో వరుసదోపిడీలు, దొంగతనాలు, హత్యలతో అలజడి సృష్టించిన ముఠా ఏడాదిగా అక్కడి పోలీసులకు చిక్కకుండా సవాలు విసిరింది. తెలంగాణలో బంగారం వినియోగం ఎక్కువగా ఉందని తెలుసుకొని హైదరాబాద్‌పై గురిపెట్టారు. ఆరుగురు సభ్యుల ముఠా హైదరాబాద్ శివార్లలో బంగారు దుకాణాలను దోచుకునేందుకు పథక రచన చేసింది. నెల ముందుగానే నగరం చేరిన వీరంతా 2 ద్విచక్రవాహనాలు కొనుగోలు చేశారు. మరో ముగ్గురిని సహాయకులుగా మార్చుకొని బంగారు దుకాణాలను గుర్తించారు. కొద్దిరోజుల ముందుగానే ఖజానా జ్యువెలరీలోకి కొనుగోలుదారులుగా వెళ్లారు. అక్కడ భద్రత, సీసీ కెమెరాలు, ఆభరణాలను గుర్తించారు. ఈ నెల 12న ఉదయం జ్యువెలరీలోకి ప్రవేశించి తుపాకులు గురిపెట్టి 10కిలోల వెండి ఆభరణాలను దోచుకున్నారు. ప్రధాన నిందితుడు ప్రిన్స్‌భారతి తుపాకీతో డిప్యూటీ మేనేజర్‌పై కాల్పులు జరిపాడు. ఇదంతా 6 నిమిషాల్లోనే ముగించుకొని బైక్‌లపై పారిపోయారు.



## ఖేలో ఇండియా, అస్మిత ఉమెన్స్ తైక్వాండో లీగ్-2025

సికింద్రాబాద్, ఆగస్ట్ 23 (వాయిస్ టుడే ప్రతినిధి): ఖేలో ఇండియా, అస్మిత ఉమెన్స్ తైక్వాండో లీగ్-2025 ను తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ప్రతిష్టాత్మకంగా శనివారం కొంపల్లి మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ కొంపల్లి ఎన్. కృష్ణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, బైరి శ్రీవిద్య ప్రశాంత్ గౌడ్ లు హాజరై క్రీడలను ప్రారంభించారు. సుమారు 200 మంది ఉమెన్స్ క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేసారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహక అధ్యక్షులు గుర్రం కృష్ణ , జనరల్ సెక్రెటరీ మీర్ వహజ్ ఖాన్, కోశాధికారి వరప్రసాద్ మారుతి, రాహుల్, దువ్వూరి గణేష్, నరేష్, సంతోషి మొదలగువారు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో బస్తీలలో మౌళిక సదుపాయాలు అస్తవ్యస్తం

### ప్రజల్లోకి వెళ్లి సమస్యలను తెలుసుకోండి

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, ఆగష్టు 23(వాయిస్ టుడే): కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ కార్పొరేటర్ల తో సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు విసుగెత్తిపోయారని.. ఏ సమస్య కూడా పరిష్కారానికి నోచుకోవడం లేదని కరెంటు, డ్రైనేజ్ ,రోడ్లు ,మంచినీరు వంటి మౌలిక సదుపాయాలు కూడా సరిగ్గా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.. ప్రజల్లోకి వెళ్లి పాదయాత్రల ద్వారా వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించే దిశగా కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు ...కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో ప్రజలు సతమతమైపోతున్నారని.. గత పది ఏళ్లలో కెసిఆర్ ప్రభుత్వంలో ఎంతో ఆనందంగా హాయిగా జీవించేవారని నేడు ఆ పరిస్థితి కానరావడం లేదని ..అందరూ కూడా బిక్కుబిక్కుమంటూ బతకాల్సిన పరిస్థితి వచ్చిందని.. కనీసం శాంతి భద్రతలు కూడా పట్టించుకునే స్థితికి నోచుకోవడం లేదని తెలిపారు.. ప్రజలకు అందుబాటులో ఉండి వారికి ధైర్యం చెప్పే విధంగా ముందుకు వెళ్లాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో.. కోఆర్డినేటర్ సతీష్ అరోరా.. కార్పొరేటర్లు ముద్దాం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ,మహేశ్వరి శ్రీహరి ,పగుడాల శిరీష బాబురావు , మాజీ కార్పొరేటర్లు, తూము శ్రవణ్ కుమార్ ,పగడాల బాబురావు మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్, కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో 'కామిక్' ప్రపంచం




హైదరాబాద్: అదో కామిక్‌ప్రపంచం..సూపర్ మ్యాన్, స్పైడర్ మ్యాన్, చోటాభీమ్.. కార్టూన్ పాత్రలు కలగలిపిన వేదిక.. ఊహాజనిత పాత్రలు మనుషులతో సందడి చేసే సందర్భం. అభిమాన పాత్ర వేషధారణలో పిల్లలు చేసే అల్లరితో వేదిక సందడిగా మారుతుంది. అదే 'కామిక్‌కాన్'. 1980ల్లో జపాన్‌లో మొదలై.. అమెరికా, భారత్‌లో విస్తరించిన ఈసంస్కృతి.. కొన్నేళ్లుగా హైదరాబాద్ వాసులను అలరిస్తోంది. అక్టోబరు 31 నుంచి నవంబరు 2 వరకు అలరించడానికి సిద్ధమైనట్టు నిర్వాహకులు ప్రకటించారు.

### ఎప్పుడు మొదలైంది..?

భారత్‌లో కామిక్‌కాన్ ఫెస్టివల్ 2011లో దిల్లీలో తొలిసారి నిర్వహించారు. ఆ తర్వాత హైదరాబాద్, చెన్నై, ముంబయి, బెంగళూరు, పుణె, కోల్‌కతా నగరాలకు విస్తరించింది. నగరంలో తొలిసారి 2014లో ప్రారంభమవగా.. ఏటా కామిక్ కాన్ ఫెస్టివల్‌లో 'కాస్‌ప్లే' పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. యువత సృజనాత్మకంగా ఆలోచిస్తూ తమకు నచ్చిన పాత్రల వేషధారణల్లో కనిపిస్తూ సందర్శకులను అలరిస్తున్నారు. వీటితో పాటు 3 రోజుల కార్యక్రమంలో కామిక్‌బుక్, గ్రాఫిక్ నావెల్, యానిమేటెడ్ సిరీస్, మూవీ, స్కైఫై, ఫాంటసీ, గేమింగ్ విభాగాల్లో నిర్వహించే పోటీల్లో రోజూ ఒక్కో విభాగం నుంచి ఒక్కో విజేతను ఎంపిక చేస్తారు.

### ఆన్‌లైన్‌లో నమోదుతో ఎంపిక

ఆన్‌లైన్‌లో వివరాల నమోదు, ప్రీ స్క్రీనింగ్ ద్వారా కాస్‌ప్లేలో పాల్గొనే వారిని ఎంపిక చేస్తారు. వేషధారణ, ప్రదర్శనలో విధించిన షరతులు తప్పక పాటించాలి. నమోదు సమయంలో తమ కాస్‌ప్లే పాత్ర వివరాలు, కాస్ట్యూమ్ డిజైన్ సమాచారం, కొన్ని సందర్భాల్లో ఫొటోలను సైతం సమర్పించాలి. ఆయా పాత్రలకు రూపొందించిన దుస్తుల్లో కచ్చితత్వం, సృజనాత్మకత, నైపుణ్యం తదితర అంశాల ఆధారంగా ప్రీ స్క్రీనింగ్ చేస్తారు. కాస్ట్యూమ్‌లో ఉపయోగించే ప్రాప్‌లు (ఆయుధాలు, ఇతర వస్తువులు) ఎలాంటి హాని చేయనివి, సురక్షితమైనవి ఉండాలి. కార్యక్రమానికి ముందే వీటిని పరిశీలిస్తారు.

### రెండు నెలల ముందు నుంచే సన్నద్ధత

కాస్‌ప్లే కోసం పోటీదారులు రెండు నెలల ముందు నుంచే సన్నద్ధమవుతుంటారు. పలు ఆన్‌లైన్ వేదికల నుంచి దుస్తులు, విగ్‌లు, మొహానికి వేసుకునే రంగులు తదితరాలన్నీ సిద్ధం చేసుకుంటారు. డిజైన్, దుస్తులు, విగ్‌లు వంటివి సేకరిస్తారు. అనంతరం పాత్రకు అనుగుణంగా నడవడం, కూర్చోవడం, ఆయుధాలను ఉపయోగించడంపై సాధన చేస్తుంటారని నిర్వాహకులు తెలిపారు.

# జానపద కళలు మన సంస్కృతి మూలాలు

### కళాబంధు డాక్టర్ పి.అనూహ్య రెడ్డి



సికింద్రాబాద్, ఆగస్టు 23 (వాయిస్ టుడే ప్రతినిధి): జానపద కళలు మన మనుగడ, మన సంస్కృతి మూలాలు అని, ఈ నేల వాసన తెలియజేసే శక్తి జానపద కళా రూపాల్లోనే ఉందనీ కళా బంధు డాక్టర్ పి.అనూహ్య రెడ్డి చెప్పారు. అంతర్జాతీయ జానపద దినోత్సవం సందర్భంగా శనివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కొవిద సహృదయ ఫౌండేషన్ సహకారంతో, కొవిద ఆర్ట్ %డ% కల్చరల్ అకాడమీ, తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం సంయుక్త ఆధ్వర్యం లో జానపద జనజాతర కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, కళాబంధు డాక్టర్ పి. అనూహ్య రెడ్డి హాజరై మాట్లాడారు. ఒక ప్రాంత చరిత్ర, కష్టాలు, ఆనందాలు, అక్కడి మనుషుల మనస్తత్వం ఇవన్నీ కళారూపాల్లో ప్రతి బింబిస్తాయనీ తెలిపారు. ఈ తరహా వేడుకలు కేవలం ఉత్సవాలు గా కాకుండా, సంస్కృతి సంరక్షణ యజ్ఞాలు గా భావించాలి అన్నారు. జానపద కళలను ముందు తరాలకు పరిచయం చేసి ప్రోత్సాహం ఇవ్వడం మనందరి సామాజిక బాధ్యత అని సూచించారు. జానపద కళాకారులు కేవలం వినోదం అందించేవారు కాదు, సమాజ విలువలను, సమైక్యతను, మనసుకు నునుపైన తాకిడి చేసే ఆత్మను అందించే మహానుభావులు అని కొనియాడారు. తెలంగాణ లోని జానపద కళాకారులు తమ ప్రతిభతో ప్రపంచానికే గర్వకారణం కావాలన్నారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులు తమ జానపద నృత్య, గేయ, వాద్య కళారూపాలను ఆవిష్కరించి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. జానపద కళాకారుల ప్రతిభను గుర్తించి వారందరినీ, నృత్య గురువులను, అతిథులను అనూహ్య రెడ్డి ఘనంగా సత్కరించారు.

### తెలంగాణ జానపద అకాడమీ ఏర్పాటు చేయాలి....

జానపదమే తెలంగాణ ప్రాణ పదం అని, తెలంగాణలో నృత్యం, నాటకం, సంగీతం, కళలు, ఫోటోగ్రఫీ, జానపదం, భాషా, సాహిత్యం వంటి విభాగాలు అన్నింటిని కలిపి ఒక సాంస్కృతిక సముదాయాన్ని నిర్మించాలని, జానపదాన్ని రక్షించడానికి తెలంగాణ జానపద అకాడమీ ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. సాంస్కృతిక కళాశాల ఆడిటోరియా లు, కాన్ఫరెన్స్ హాల్ ను ప్రతి మండల హెడ్ క్వార్టర్ లో ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణ జానపద కళాకారుల వృత్తి ఉపాధి వికాసానికి నాంది పలికాలని డిమాండ్ చేశారు. సమగ్ర సర్వే చేపట్టి కళాకారులందర్నీ గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలనీ, కళాకారులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి అర్హులైన కళాకారులందరికి పది వేల రూపాయలు జీవనభృతి ప్రతి నెల ఇవ్వాలని, 55 సంవత్సరాలు దాటిన కళాకారులందరికి 5 వేయిలు వృద్ధాప్య పింఛన్లు ఇవ్వాలన్నారు. ప్రతి కళాకారునికి ఈ ఎస్ ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ఉచిత ప్రయాణ సౌకర్యాలు కల్పించాలనీ, ప్రతి కళాకారునికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరి చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సాంస్కృతిక కార్యక్రమాలు డిపిఆర్ఓ ద్వారా అందరికీ అవకాశాలు కల్పించాలని, సంవత్సరం లో 100 రోజులు తగ్గకుండా ప్రదర్శనలు ఇప్పించాలన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన కళాకారులకు 10 లక్షలు సాధారణంగా మరణించిన కళాకారులకు 5 లక్షలు అందజేయాలన్నారు. ప్రాచీన పురావస్తు కళాఖండాలను జానపదుల వాయిద్యాలను భద్రపరిచేందుకు ప్రత్యేక మ్యూజియంలను ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జానపద గాయకుడు, దర్శకుడు కే నరసింహ, మాజీ ఎంపీటీసీ అట్ల రవీందర్ రెడ్డి-మంజుల దంపతులు, చినుకు మూర్తి, భూపతి వెంకటేశ్వర్లు, హిమ బిందు, రాములు, విజ్ఞాన దర్శిని టి రమేష్, నృత్య గురువులు లావణ్య తదితరులు పాల్గొన్నారు.



## కోట్ల రూపాయలు పెట్టీ కొన్న స్థలాన్ని ఆక్రమిస్తున్నారు

### మేడ్చల్ జిల్లా బిజెపి పార్టీ కౌన్సిల్ మెంబర్ రవీంద్ర సాగర్

నాచారం ఆగస్టు 23(వాయిస్ టుడే):కోట్ల రూపాయలు పెట్టీ కొన్న స్థలాన్ని ఆక్రమించాలని కొంత మంది ప్రయత్నిస్తున్నారని బాధితులకు అండగా ఉండి రక్షించే ప్రయత్నం చేస్తున్నందుకు స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, ఆక్రమణ దారులతో కలిసి నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అని మేడ్చల్ జిల్లా బిజెపి పార్టీ కౌన్సిల్ మెంబర్ రవీంద్ర సాగర్ అన్నారు. ఈ మేరకు మల్లాపూర్ లోని గోకుల్ నగర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రవీంద్ర సాగర్ మాట్లాడుతూ... 1968లో మల్లాపూరు డివిజన్ గోకుల్ నగర్ లో లేఅవుట్ చేయడం జరిగిందన్నారు. కొన్ని ప్లాట్లు ఆన్లైన్లోకి ఎక్కకపోవడం వల్ల వాటిపై కొంత మంది వ్యక్తులు కన్నేసి. కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ప్లాటు కోర్టులో కేసు ఉందని తెలువకపోవడం వల్ల ఓ బాధితుడు ఆవుల చందు రెండు కోట్లు పెట్టి ఇదే వెంచర్లు ప్లాట్ ను కొనుగోలు చేస్తూ అతన్ని కార్పొరేటర్ అండతో కొంత మంది ఆక్రమణ దారులు రకాల ఇబ్బందులకు గురి చేస్తూ బెదిరించడం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితునికి అండగా ఉండటంతో నాపై కూడా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని రవీంద్ర సాగర్ మండిపడ్డారు. నాపై చేసిన ఆరోపణలకు,నా ఆస్తులపై ఎలాంటి న్యాయ విచారణకైనా సిద్ధంగా ఉన్నానని తెలిపారు. కార్పొరేటర్ అనుచరులు చేసిన అక్రమాలను కూడా నేను బయట పెడతా అని హెచ్చరించారు. అమాయక బాధితులను పోలీసులు, అధికారులు, ప్రభుత్వం రక్షించాలని కోరారు.

## జేఎన్టీయుహెచ్ ఎన్ఎస్‌యుఐ విద్యార్థి సంఘం యూనివర్సిటీ ప్రెసిడెంట్‌గా సన్నీ ఇమన్యుయేల్ నియామకం

### టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్



కూకట్‌పల్లి, ఆగష్టు 23 (వాయిస్‌టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని జేఎన్టీయు హెచ్ కు కాంగ్రెస్ అనుబంధ విద్యార్థి సంఘం ఎన్ఎస్ యుఐ యూనివర్సిటీ ప్రెసిడెంట్ గా నూతనంగా నియమితులైన సన్నీ ఇమన్యుయేల్ మర్యాదపూర్వకంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ను మూసాపేట్ లోని హేమ దుర్గా భవాని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా సన్నీ మరియు వారి బృందాన్ని బండి రమేష్ మరియు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు శాలువాతో సత్కరించి వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట జేఎన్టీయుహెచ్ జేఏసీ స్టేట్ ప్రెసిడెంట్ బాలానగర్ సందీప్, వర్కింగ్ ప్రెసిడెంట్ దాస్యం విక్రాంత్, శ్రీకాంత్, రాంచరణ్, ఉదయ్ తివారి, శశి ప్రీతం, సలీం, భార్గవ్, అభిషేక్, సృజన్ లు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో సమ భాగస్వాము లైనప్పుడే దేశ సమగ్ర అభివృద్ధి సాధ్యం

### ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ నాయకులు ఝాన్సీ, సంధ్య




సికింద్రాబాద్, ఆగస్టు 23 (వాయిస్ టుడే ప్రతినిధి): సమాజంలో దేశ జనాభాలో సగమైన మహిళలు, ఉత్పత్తి కార్యక్రమాల్లో పాలు పంచుకుంటూ ఉద్యోగ, ఉపాధి రంగాల్లో సమ భాగస్వాము లైనప్పుడే దేశ సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందనీ ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ నాయకులు ఝాన్సీ, సంధ్య లు అన్నారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో ప్రగతిశీల మహిళా సంఘం తెలంగాణ రాష్ట్రం, దేశవ్యాప్త నేషనల్ కోఆర్డినేషన్ పిలుపులో భాగంగా మహిళల అధికారం హక్కు కై పోరాడుదాం అనే అంశంపై మహిళా సంఘాలతో రాష్ట్రస్థాయి సదస్సును నిర్వహించారు. సదస్సు కు జాతీయ నాయకులు ఝాన్సీ, సంధ్య, రాష్ట్ర అధ్యక్షులు అనసూయ లు హాజరై మాట్లాడారు. మహిళలు తమ జీవితాల లో ముఖ్యమైన నిర్ణయాలను తీసుకునే హక్కు, స్వేచ్ఛ, సమానత్వపు హక్కులో భాగమే అయినా మన దేశంలో ఉన్న కుల మత కుటుంబ కట్టుబాట్లు, పరువు పేరుతో ఆడపిల్లలపై కుటుంబం, సమాజం, అణిచివేత కొనసాగుతుందన్నారు. ఉన్నత చదువులు చదివి ఆర్థికంగా సంపాదన పరులైన మహిళలు కూడా కుటుంబం తల్లిదండ్రుల అభిశానికి వ్యతిరేకంగా ఉద్యోగ ఉపాధి వివాహ నిర్ణయాలను తీసుకున్న సందర్భాలలో క్రూరంగా హత్యలకు గురవుతున్న సంఘటనలు జరుగుతున్నాయని ఆవేదన వెళ్ళబుచారు. హర్యానాలోని గురుగ్రామ్ లో రాధిక యాదవ్ వుదంతం దీనికి ఒక ఉదాహరణ గా సూచించారు. వర్ధమాన టెన్నిస్ క్రీడాకారిణి అంతర్జాతీయంగా 113 జాతీయంగా ఐదవ ర్యాంకులో ఉన్న ఇరవై ఒక్క సంవత్సరాల రాధిక యాదవ్ తన అభిరుచికి అనుగుణంగా టెన్నిస్ కోచింగ్ ఇస్తున్నందుకు రూల్స్ చేస్తున్నందుకు కన్నతండ్రి తుపాకీతో కాల్చి చంపాడనీ, ఇటీవలి కేరళ, తిరుపతి, కడప, ఖమ్మం జిల్లాలోని యువతుల మరణాలు మర్చిపోలేనివన్నారు. కులాల, మతాలకు అతీతంగా వివాహాలు చేసుకున్న లేక ప్రేమించిన ఆడపిల్లలను కుటుంబ సభ్యులే హత్యలకు పాల్పడు తున్నారన్నారు. సనాతన ధర్మ పునరుజ్జీవన కార్యక్రమం వేగవంతమై వ్యక్తిగత స్వేచ్ఛ హరించబడుతుందనీ చెప్పారు. మహిళలపై ఇది మరింతగా ప్రయోగింపబడుతూ బాధితులనే నిందితులుగా వారి నడవడిక, అభిరుచులు దుస్తులమంటే కారణాలు చూపుతూ ప్రత్యక్షంగా పరోక్షంగా వారిని శిక్షించే పరిస్థితులు నెలకొంటున్నాయనీ, పోలీస్ రంగం న్యాయవ్యవస్థలు సైతం మహిళా రక్షణ చట్టాలను వారి అనుకూలంగా నిర్వచించుకుంటూ మహిళలను నేరస్తులుగా చిత్రిస్తూ ఆత్మ న్యూనతకు గురి చేస్తున్నారన్నారు. మహిళల అభివృద్ధికి విద్యా శాస్త్ర సాంకేతిక రంగాలలో వారు పాలుపంచుకోవడం ఎంతో అవసరమన్నారు. అందుకోసం దేశ మహిళలంతా ఐక్యంగా స్వేచ్ఛ, సమానత్వం, సమాన ప్రాతినిత్యం కొరకు పోరాడాల్సిన కర్తవ్యాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మంగ, సామాజిక కార్యకర్తలు అంబిక, భండారు విజయ, జ్యోతి, కె. సత్యవతి, అనురాధ, జానకి, ఊకె పద్మ, జ్యోతి పాల్గొన్నారు.





# ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

### రాష్ట్ర ప్రభుత్వం విశ్వాసనీయతను నిలుపుకోవాలి...

### యు.ఎస్.పి.సి. మహాధర్నాలో పలువురు వక్తలు

సికింద్రాబాద్, ఆగస్టు 23 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించి రాష్ట్ర ప్రభుత్వం తమ విశ్వసనీయత నిలుపుకోవాలని యు.ఎస్.పి.సి మహాధర్నాలో పలువురు వక్తలు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఇందిరాపార్కు వద్ద గల ధర్నా చౌక్ లో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యు.ఎస్.పి.సి. ఆధ్వర్యంలో మహాధర్న చేపట్టారు. ఈ ధర్నాకు టీజీఈ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, ఏలూరు శ్రీనివాస్ రావు, మాజీ ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ నాగేశ్వర్, అలుగుబెల్లి నర్సిరెడ్డి, అరుణోదయ విమలక్క పెన్షనర్ల సంఘం ఉపాధ్యక్షులు ఎల్ అరుణమ్మ మొదలగు నాయకులు హాజరై మద్దతు తెలుపుతూ మాట్లాడారు. ప్రజా ప్రభుత్వంలో సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని ఉపాధ్యాయులు ఆశించారని, 20 నెలలుగా ఓపికతో ఎదురుచూస్తున్నా ప్రభుత్వం తీవ్రమైన జాప్యాన్ని ప్రదర్శిస్తుందని, మేనిఫెస్టోలో పొందుపరిచిన ఎన్నికల హామీలను సైతం అమలు పరచడం లేదని విమర్శించారు. విద్యాశాఖలో ఎన్జీవోల జోక్యాన్ని నివారించాలన్నారు. నూతన జిల్లాలకు డీఈవో పోస్టులను, రెవెన్యూ డివిజన్ కు డిప్యూటీ ఈవో పోస్టులను, నూతన మండలాలకు ఎంఈఓ పోస్టులను మంజూరు చేయాలన్నారు. ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ రూల్స్ రూపొందించి ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలనీ డిమాండ్ చేశారు. అశాస్త్రీయమైన ఉపాధ్యాయుల సర్దుబాటు ఉత్తర్వులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పి ఆర్ సి ని తక్షణమే అమలు చేయాలన్నారు. సిపిఎస్ రద్దు చేయాలనీ, ఉపాధ్యాయుల పెన్షన్లు వివిధ రకాల పెండింగ్ బిల్లును వెంటనే విడుదల చేయాలని కోరారు. గురుకుల టైం టేబుల్ సవరించాలని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పండిట్ పీఈటి పోస్టులు అప్డేట్ చేయాలన్నారు. నూతన పోస్టులు మంజూరు చేయాలని కేజీబీవీ యుఆర్ఎస్ ఉద్యోగులకు కనీస వేతనాలు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. మోడల్ స్కూల్ టీచర్లకు కారుణ్య నియామకాలు పదోన్నతులు ఇవ్వాలని ఎయిడెడ్ పాఠశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్నారు.జీవో నెంబర్ 317 బాధితులకు న్యాయం చేయాలన్నారు. ప్రాథమిక పాఠశాలకు 5571 పిఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేయాలని, డి.ఎడ్, బి.ఎడ్ అర్హతలున్న ప్రతి ఎస్జీటీకి పిఎస్ హెచ్ఎం ప్రమోషన్ కు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. 398 వేతనంతో పనిచేసిన స్పెషల్ టీచర్ సర్వీస్కు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని 28 డిఎస్సీ టీచర్లకు 12 నెలల వేతనం చెల్లించాలని కోరారు. పై సమస్యల పై ప్రభుత్వానికి అనేకమార్లు విన్నవించిన సమస్యలను పరిష్కరించకపోవడంతో యూఎస్ పిసి. ఉద్యమ కార్యాచరణ నిర్ణయించిందన్నారు. ఇది ఆరంభం మాత్రమేనని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తులో మరింత ఉధృతంగా పోరాటాలు కొనసాగుతాయని హెచ్చరించారు.

### ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి కృత నిశ్చయంతో ఉంది: ప్రొఫెసర్ కోదండరాం....

ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం చెప్పారు. రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయుల ఎదుర్కొంటున్న సమస్యలు రాష్ట్ర ప్రభుత్వానికి తెలుసని మరల సీఎం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో ఒక్కొక్క సమస్యను పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్లాలని ఉద్యోగ ఉపాధ్యాయులకు సూచించారు.




## బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో మేగా రక్తదాన శిబిరం

వరంగల్ ( వాయిస్ టుడే ) ఆగష్టు 23 : రక్తదానం చేయడం వలన ఆపదలో ఉన్నవారికి ప్రాణదానం చేసే అవకాశం మనకు లభిస్తుందనీ బ్రహ్మకుమారిస్ బి కె సవిత అన్నారు. బ్రహ్మకుమారీస్ ఉమ్మడి వరంగల్ శాఖలు ఆధ్వర్యంలో విశ్వ బంధుత్వ దినోత్సవం రాజయోగిని ప్రకాశమణి దాది 18,వ పుణ్యస్మృతి సందర్భంగా ఆదివారం, సోమవారం శివనగర్ లోని బ్రహ్మకుమారి విశ్వశాంతి భవన్ లో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు బ్రహ్మకుమారిస్ తెలిపారు.ఉదయం 10గం నుండి 1 గం వరకు, మధ్యాహ్నం 2గం నుండి 5 గం వరకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందనీ,ఈ కార్యక్రమానికి రెడ్ క్రాస్, అలాగే రోటరీ క్లబ్ వారు తమ సహాయ సహకారాలు అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్థానికులు ప్రజలు పాల్గొనాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో బి.కె.సవితతో పాటు బి.కె.కల్పన, బి.కె.శ్రీదేవి, బి.కె.విమల, బి.కె.సుధాకర్, బి.కె.శశిధర్, బి.కె.పొన్న హరినాథ్, బి.కె.కల్వ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సురవరం మృతి సిపిఐకి తీరనిలోటు



తొర్రూరు, ఆగస్ట్ 23 వాయిస్ టుడే : సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం సిపిఐ పార్టీ కి తీరని లోటుఅని ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు ఓమ బిక్షపతి, సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్ మాట్లాడుతూ మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయం ముందు కామ్రేడ్ సుధాకర్ రెడ్డి కి సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కామ్రేడ్ సుధాకర్ రెడ్డి సమాజంలో పేదలు, కార్మికులు, రైతులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిస్కారం కోసం ఉద్యమాలు నిర్వహించడం తో పాటు, చట్ట సభలలో పోరాడాడని వారు అన్నారు. విద్యుత్ చార్జీలు పెంపు, రైతు సంక్షోభం, కార్మికుల హక్కులు, వ్యక్తుల ఆర్థిక, సామాజిక హక్కుల రక్షణకు ఆయన జీవితం మొత్తం పోరాటం సాగించాడ ని వారు అన్నారు. ముఖ్యంగా, 21 ఏళ్లకు ఓటు హక్కు ఉండేది దేశంలో రెండు దశాబ్దాల పాటు ఆయన 18 ఏళ్లకు ఓటు హక్కు కల్పించే విషయం తో పాటు,నిరుద్యోగ సమస్య నిర్మూలించి అర్హులు అందరికి ఉద్యోగాలు ఇవ్వాలని, చేసిన ఉద్యమంలో కీలకంగా నిలిచి, యువజన, విద్యార్థుల రాజకీయ హక్కులకు గట్టిగా నిలిచారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శిలు పేర బోయిన కిరణ్ కుమార్, గణపురం లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి ముద్రబోయిన వెంకన్న, రైతు సంఘం నాయకులు కోటగిరి యకాంతం ,గ్రామ శాఖ కార్యదర్శిలు మందపురి శ్యామ్, అజ్మీర వీరన్న, యువజన నాయకులు క్రాంతి కుమార్, కుమారస్వామి, వెంకన్న, రమేష్ పాల్గొన్నారు.

# విద్యార్థులను గోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### పెండింగు స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలి

### మాజీ కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్

### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఫీజు దీక్ష..

### అడ్డుకున్న పోలీసులు




హనుమకొండ, వాయిస్ టుడే: రాష్ట్రంలో పెండింగులో ఉన్నటువంటి స్కాలర్షిప్ లను మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలని మాజీ కుడా చైర్మన్, మాస్టర్ జీ విద్యాసంస్థల అధినేత సుందర్ రాజ్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగులో ఉన్నటువంటి బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఫీజు దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుందర్ రాజ్ యాదవ్ హాజరై దీక్ష చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులకు పూలమాలలు వేసి వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్షిప్లను, ఫీజు రీయింబర్స్ మెంట్ ను విడుదల చేయకుండా విద్యార్థులను గోస పడుతుందని మండిపడ్డారు. వెంటనే పెండింగులో ఉన్నటువంటి బకాయిలను విడుదల చేయాలన్నారు. పెండింగ్ బకాయిలు విడుదల చేయకుంటే తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులను అందరిని కలుపుకొని ఎమ్మెల్యేలు, ఎంపీలు మరియు మంత్రుల ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. తాను కూడా విద్యార్థుల పక్షాన ఉండి పోరాడతా అని సుందర్ రాజ్ యాదవ్ తెలిపారు.

అనంతరం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కిరణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 8158 కోట్ల స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ పెండింగులో ఉన్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. విద్యార్థులు అనేకమైన సమస్యలతో రాష్ట్రంలో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలాగే ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దగ్గరికి వస్తున్న కూడా ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో పెండింగులో ఉన్న బకాయిలు విడుదల కాక పేద, మధ్య తరగతి కుటుంబాల విద్యార్థులు డబ్బులు లేక సర్టిఫికెట్స్ తీసుకోక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగ సమస్యల పైన దృష్టి పెట్టి రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని కేటాయించి పెండింగులో ఉన్నటువంటి స్కాలర్షిప్లను మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలని.. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, జిల్లా సహాయ కార్యదర్శి బీరెడ్డి జస్వంత్, జిల్లా కమిటీ సభ్యులు మడికొండ ప్రశాంత్, బొచ్చు ఈశ్వర్, ఎండి ఇస్మాయిల్, పవన్ కుమార్, రాకేష్ రెడ్డి, అరుణ్ కుమార్, ప్రదీప్, కృష్ణ, సందీప్, రాజకుమార్, రాహుల్, సాయి, పెద్దసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## టిపిసిసి లీగల్ సెల్ మీటింగ్‌కు హాజరైన జిల్లా ప్రతినిదులు



జగిత్యాల : టిపిసిసి లీగల్ సెల్ జగిత్యాల లో జరిగిన మీటింగ్‌కు కరీంనగర్ జిల్లా లీగల్ సెల్ ప్రతినిదులు శనివారం హాజరైనారు. టిపిసిసి లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ లీగల్ సెల్ ను అన్ని జిల్లాల్లో విస్తరించి బలోపేతం చెయ్యడానికి కృషి చేస్తున్నామని, అదేవిధంగా 41 ఎ సి అర్ పి సి స్టేషన్ బెయిల్ 7 సం. నుండి 5 సం. లకు తగ్గించే విదంగా ఆలోచన ప్రభుత్వం దృష్టి లో ఉన్నదని తెలిపారు. ప్రభుత్వం ఎన్నికల్లో న్యాయవాదుల 4 హామీ లను త్వరలోనే కార్యరూపం దాల్చునున్నాద న్నారు. జగిత్యాల జిల్లా లీగల్ సెల్ ఆధ్వర్యం లో జరిగిన సమావేశానికి కరీంనగర్ జిల్లా లీగల్ సెల్ చైర్మన్ కల్లెపల్లి లక్ష్మయ్య, లీగల్ సెల్ బాధ్యులు భుక్య రజనీష్, కొత్త ప్రకాశ్, కూర శ్రీనివాస్ రెడ్డి, ఉప్పుల అంజన్ కుమార్, గౌతం రాజు, దేవ కిషన్,రత్న రెడ్డి పాల్గొన్నారు.



## ఫార్మాటివ్ అసెస్ మెంట్ పరీక్షలలో విజేతలకు బహుమతి ప్రదానం

వరంగల్ ( వాయిస్ టుడే ) ఆగష్టు 23 : నగరం లోని ఏవివి కళాశాల లో ఈ అకడమిక్ సంవత్సరం 2025-26 లో రాష్ట్ర విద్యా శాఖ ఆదేశానుసారం 6నుండి 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన ఫార్మాటివ్ అసెస్ మెంట్-%× (ఫీూ-×%) పరీక్ష లలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థినీ, విద్యార్థులను అభినందిస్తూ వంగేటి రక్షిత్, సాఫ్టువేర్ ఇంజనీర్ బహుకరించిన రూ.3,000/- విలువ గల బహుమతులను శనివారం స్కూల్ ప్రిన్సిపాల్ డా. భుజేందర్ రెడ్డి మరియు అకడమిక్ కో ఆర్డినేటర్ వాసుదేవుల చేతుల మీదుగా విద్యార్థులకు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం లో పేరిణి నృత్యానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చిన వరంగల్ వాస్తవ్యులు, మరియు పాఠశాల పూర్వ విద్యార్థి పేరిణి రంజిత్ తన బృందంతో అద్భుతమైన పేరిణి నృత్య ప్రదర్శనతో విద్యార్థులను అలరించడమే కాకుండా తాను ఈ పాఠశాల పూర్వ విద్యార్థినే కాబట్టి పేరిణి నృత్యం నేర్చుకోవాలని ఆసక్తి గల ఈ పాఠశాల విద్యార్థులకు పూర్తి ఉచితంగానే పేరిణి నృత్యాన్ని నేర్పిస్తానని వాగ్దానం చేసినందులకు గాను పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ డా. భుజేందర్ రెడ్డి, అకడమిక్ కో ఆర్డినేటర్ వాసుదేవులు మరియు ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్

### మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్

తొర్రూరు, ఆగస్ట్ 23 వాయిస్ టుడే : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల కార్యాచరణలో భాగంగా శనివారం మెప్మా పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యందు స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు మొత్తం పది స్టాల్స్ లో పది రకాల ఫుడ్ ఐటమ్స్ ఏర్పాటు చేశారు ఈ యొక్క స్టాల్స్ ని మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెప్మా ద్వారా ఉపాధి పొందిన మహిళలు ఆర్థిక పురోగతి సాధించేలా కృషి చేయాలన్నారు పట్టణ ప్రజలతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చే ప్రజలకు కూడా నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు ఈ సందర్భంగా సుమారు 7500 రూపాయల విక్రయాలు జరిగాయని అన్నారు. సుమారు 250 మంది మహిళా సంఘం సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు పాల్గొన్న వారిలో మేనేజర్ కట్ట స్వామి, వార్డ్ ఆఫీసర్లు ,మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై కలెక్టర్‌కు లారీ ఓనర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యుల వినతి పత్రం

వరంగల్ ( వాయిస్ టుడే ) ఆగష్టు 23 : వరంగల్ జిల్లా లారీ అసోసియేషన్ కమిటీ సభ్యులు అలాగే లారీ యజమానులు శనివారం లారీ అసోసియేషన్ గ్రౌండ్లో సమావేశం నిర్వహించి పలు సమస్యలను తెలపడం జరిగింది.సమస్యలపై జిల్లా కలెక్టర్, ఆర్టీవో, ఫర్టిలైజర్ కాంట్రాక్టర్ కి డీలర్లకు వినతిపత్రం ఇవ్వడం జరిగిందనీ, వినతి పత్రంలో పేర్కొన్న సమస్యలు లారీ యజమానులు లోడింగ్ లు లేవని అవస్థలు పడుతున్నారని అన్నారు. తమకు కూడా ఫెర్టిలైజర్ లోడింగ్ లు ఇవ్వాలని ఈ సందర్భంగా కోరారు. అలాగే కాంగ్రెస్ నాయకులు నవీన్ రాజ్ పై బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలని, ఫీరోజ్ అలీ అడ్డగోలుగా చేసిన వాక్యాలపై బేశరతుగా వెనక్కు తీసుకోవాలని హెచ్చరించారు. అలాగే అసోసియేషన్ సంబంధించిన లెక్కలు తేల్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ది వరంగల్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వేముల భూపాల్, కోశాధికారి ఎండి జాకీర్, కమిటీ సభ్యులు లారీ యజమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## ప్రతిపక్ష ప్రభుత్వాలను అస్థిరపరిచేందుకే 130 సవరణబిల్లు

### రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జినాగయ్య

తొర్రూరు, ఆగస్ట్ 23 వాయిస్ టుడే: ప్రజా ప్రయోజనాల సంక్షేమం-సుపరిపాలన పేరుతో ప్రవేశపెట్టిన రాజ్యాంగ బిల్లు-2025 (130 వ సవరణ బిల్లు) ను ప్రతి పక్షాల నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిర పరిచేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లు ను తీసుకు వచ్చిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగయ్య అన్నారు. తొర్రూరు పట్టణంలోని తిరుమల ఫంక్షన్ హాల్ లో రెండురోజుల పాటు నిర్వహించిన సిపిఎం జిల్లా రాజకీయ శిక్షణ తరగతులకు రెండవ రోజు హాజరైన నాగయ్య శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.భారత దేశ ఫెడరల్ వ్యవస్థను దెబ్బ తీసేందుకు ఉద్దేశించిన నిరంకుశ చట్టాన్ని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిందే తప్ప,అవినీతి ని అంతమొందించడానికి కాదని ఘాటుగా విమర్శించారు.ప్రతిపక్షా నేతలపై కేంద్ర దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తున్న ఈ ప్రతీకార రాజకీయ శకంలో ఈ బిల్లు కచ్చితంగా రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకోవడానికి, ప్రజాస్వామ్య ప్రమాణాలు పడిపోవడానికి ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు.పెట్టుబడి దారుల అండతో మూడవ సారి అధికారంలోకి వచ్చిన బిజెపి పార్టీ కర్రె గుట్టలో విలువైన ఖనిజాలను కార్పోరేట్ సంస్థ లకు దాచిపెట్టడానికే ఆదివాసులకు అండగా ఉండి పోరాడుతున్న మావోయిస్టు లను లక్ష్యం గా చేసుకుని బూటకపు ఎన్ కౌంటర్ లతో వందలాదిమంది ని చంపారని ఆవేదన వెలిబుచ్చారు. ప్రతి పక్ష పార్టీ లపై కక్ష్య సాధింపు చర్యలు మానుకోని దేశ అభివృద్ధి పై దృష్టి పెట్టాలని కేంద్ర ప్రభుత్వానికి హితవు పలికారు.అనంతరం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న ప్రిన్సిపాల్ గా వ్యవహరించిన రెండవ రోజు శిక్షణ తరగతులలో ముగింపు సందర్భంగా జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పార్టీ శ్రేణులు క్షేత్ర స్దాయిలో సర్వే చేసి పోరాటాలు చేయాలని, శాఖలలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను ఘనంగా నిర్వహించి, నాటి పోరాటంలో కమ్యూనిస్టు లు చేసిన పోరాటాలను వివరించాలని చెప్పారు. ముందుగా సిపిఐ పార్టీ మాజీ జాతీయ కార్యదర్శి సురవరం సుధాకరరెడ్డి మృతి పట్ల శిక్షణ తరగతులలో రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న, కుంట ఉపేందర్ ,ఆకుల రాజు, జిల్లా కమిటి సభ్యులు బొల్లం అశోక్, తొర్రూరు మండల కార్యదర్శి ఎండి యాకూబ్, మండల కమిటీ సభ్యులు సోమిరెడ్డి, మార్క సాంబయ్య, బొల్లం మమత, కొమ్మనబోయిన యాకయ్య, ధరావత్ యాకయ్య, గుద్దేటి సాయి మల్లు, దొనకా దర్గయ్య, ఉమ్మగాని యాకయ్య, జితేందర్ రెడ్డి, గజ్జి రామ్మూర్తి, ఎండి నజీర్, అఫ్జల్ బీ, దొమ్మటి సోమయ్య, శైలజ, శంకర్, తిమిడి రవి, తదితరులు పాల్గొన్నారు.



## 32వ డివిజన్లో వన మహెూత్సవ కార్యక్రమము

### - ప్రారంభించిన స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి

వరంగల్ ( వాయిస్ టుడే ) ఆగష్టు 23 : వరంగల్ తూర్పు 32వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి ఆధ్వర్యంలో డివిజన్ లోని మహిళా కమ్యూనిటీ హాల్ లో వన మహెూత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించి స్థానిక ప్రజలకి మొక్కలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాట్లాడుతూ "పచ్చని భవిష్యత్తు కోసం మరో ముందడుగు"అనే నినాదంతో ప్రతి గృహానికి మొక్కలను అందజేసే లక్ష్యంతో ఆదివారం నుండి ప్రత్యేక పంపిణీ కార్యక్రమాలు నిర్వహించానన్నామని, అలాగే పర్యావరణాన్ని కాపాడుతూ డివిజన్ నీ పచ్చగా, స్వచ్ఛంగా, ఆరోగ్యవంతంగా మార్చడంలో ప్రతి ఒక్కరూ చురుకుగా భాగస్వాముల వ్వాలని ఈ సందర్బంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తో పాటు కాంగ్రెస్ నాయకులు నాగపురి సంజయ్ బాబు వెల్ది శివమూర్తి, వంగరి కోటి, కేదారి పద్మ, నూకల స్వరూప మరియు ఆర్పీలు అంగన్వాడీ టీచర్స్ స్థానిక ప్రజలు పాల్గొనడం జరిగింది

# ప్రజా జనహిత పాదయాత్రలో భాగస్వాములు కావాలి

**అభివృద్ధిని ప్రజలకు వివరిస్తాం**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో వందశాతం విజయం సాధిస్తాం..**

**ఈనెల 25, 26వ తేదీల్లో వర్ధన్నపేట నియోజకవర్గంలో యాత్ర**

**ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్ష సమావేశంలో మంత్రులు, ఎమ్మెల్యేలు**




హనుమకొండ, వాయిస్ టుడే: కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే ప్రజా జనహిత పాదయాత్ర చేపడుతునట్లు రాష్ట్ర మంత్రులు లక్ష్మణ్, సీతక్క ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు అన్నారు. ఈ పాదయాత్రలో ప్రజలు అందరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆగస్ట్ 25, 26వ తేదీలలో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ చేపట్టనున్న జనహిత పాదయాత్ర వర్ధన్నపేట నియోజకవర్గంలో కొనసాగనుందని వారు తెలిపారు. ఈ మేరకు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకుల సమీక్ష సమావేశంలో ముఖ్య అతిథులుగా జిల్లా పార్టీ వ్యవహారాల ఇంచార్జ్, రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, సీతకు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ మాట్లాడుతూ వర్ధన్నపేట శాసన సభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నేతృత్వంలో ఈ పాదయాత్ర సాగుతుందని అన్నారు. ఆగస్టు 26న సాయంత్రం 4 గంటలకు వర్ధన్నపేట మండలం, ఇల్లంద మార్కెట్ నుండి వర్ధన్నపేట టౌన్ అంబేద్కర్ సెంటర్ వరకు యాత్ర కొనసాగుతుందని అన్నారు. 26వ తేదీన ఉదయం 6.30 గంటలకు వర్ధన్నపేట టౌన్ ఫిరంగిగడ్డ ప్రభుత్వ పాఠశాలలో శ్రమదాన కార్యక్రమం, ఉదయం 10గంటలకు ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకుంటారని మంత్రి తెలిపారు. పాదయాత్రని విజయవంతం చేసేలా సన్నద్ధం కావాలని మంత్రి. పిలుపునిచ్చారు.

గడిచిన 20 నెలల్లో భారతదేశంలోనే ఏ ప్రభుత్వం చేపట్టలేని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టి విజయవంతంగా అమలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు సవివరంగా ఈ యాత్ర ద్వారా ప్రజలకు వివరిస్తామని చెప్పారు. రాహుల్ గాంధీ రేపడుతున్న కార్యక్రమాలు, ఆలోచన విధానాలను ప్రజల వివరించే దిశగా సాగాలని ప్రజలకు మరింత చేరువ అయ్యేందుకు పాదయాత్ర దోహదపడుతుందని వివరించారు. కాంగ్రెస్ అధికారంలో వచ్చాక అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని ఇకపై అభివృద్ధి తో పాటు పార్టీ బలోపేతం, కార్యకర్తలు అభివృద్ధి, పదవులు విషయంలో మరింత మురుకుగా పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నూరుశాతం విజయం సాధించి తీరుతామని ఆశాభావం వ్యక్తంచేశారు. వరంగల్ జిల్లా భద్రకాళీ అమ్మవారి ఆశీస్సులతో ఉమ్మడి జిల్లా నేతలు ఐకమత్యంతో సమన్వయంగా పాల్గొనాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య లక్ష్మణ్ నాయక్, ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యేలు కే.ఆర్ నాగరాజు, మక్కన్ రాజ్ సింగ్ ఠాకూర్, యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు బిట్ల సత్యనారాయణ, శ్రీనివాస్, ధర్మారావు, పీసీసీ ప్రధాన కార్యదర్శి ఈ.వి శ్రీనివాస్, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీను బాబు, పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిత ప్రకాష్, పైడాకుల అశోక్, మేయర్ గుండు సుధారాణి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను మరింత వేగవంతం చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### కమలాపూర్ మండలంలో 2 BHK, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన

హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని గూడూరు గ్రామంలో 50 రెండు పడక గదుల ఇళ్లు (2BHK), కమలాపూర్ లో 270 రెండు పడక గదుల ఇళ్లు, మరిపెల్లి గూడెంలో 50 రెండు పడక గదుల ఇళ్ళ సముదాయాలలో తాగునీరు, విద్యుత్తు, డ్రైనేజీ, తదితర మౌలిక వసతుల కల్పన, పైలట్ గ్రామమైన మండలంలోని దేశరాజు పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని గృహ నిర్మాణ, ఆర్ అండ్ బి శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించారు. రెండు పడక గదుల ఇళ్ల (2BHK) సముదాయంలో మౌలిక వసతుల కల్పన, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతి గురించి ఆ శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ మూడు గ్రామాలలోని రెండు పడక గదుల ఇళ్ల సముదాయంలో తాగునీరు విద్యుత్ డ్రైనేజ్ వ్యవస్థల పనులను త్వరగా పూర్తి చేయాలని ఆర్ అండ్ బి శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. దేశరాజుపల్లి లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు పూర్తిస్థాయిలో నిర్మాణాలను పూర్తిచేసుకుని సెప్టెంబర్ 15 నాటికల్లా గృహప్రవేశాలకు సిద్ధం చేసి ఉంచాలని లబ్ధిదారులకు, అధికారులకు సూచించారు. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు 45 రోజుల్లో నిర్మాణ పనులు ప్రారంభించక పోతే వాటిని రద్దు చేస్తామన్నారు. ఇల్లు మొదలుపెట్టిన లబ్ధిదారులు 90 రోజుల్లో నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని అన్నారు. ఇండ్ల నిర్మాణాలను మరింత వేగవంతం చేసుకోవాలని లబ్ధిదారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పీ.డీ సిద్ధార్థ నాయక్, ఆర్ అండ్ బి డీ.ఈ రాజు పాండే, కమలాపూర్ తహసీల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో గుండె బాబు, ఇతర అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులు వాడండి

### కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమెల సత్పతి



కరీంనగర్, ఆగస్టు 23(వాయిస్ టుడే): పర్యావరణ పరిరక్షణకు దోహదపడే మట్టి విగ్రహాలు పూజించలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. యువ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మట్టి గణపతులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అనే మట్టి గణపతులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ రూపొందించిన పోస్టర్ ను కలెక్టర్ సమావేశ మందిరంలో ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలసత్పతి మాట్లాడుతూ ఇంటింటా మట్టి గణపతి విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని అన్నారు.పర్యావరణ పరిరక్షణకు దోహదపడే మట్టి గణపతులను ప్రతిష్టించాలని కోరారు.కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలా%శీ% మాట్లాడుతూ రసాయనలతో తయారుచేసే రంగురంగుల వినాయకులతో పర్యావరణం ముప్పు పొంచి ఉన్నదని అన్నారు.పిఓపితో తయారైన వాటిని ఆదరిస్తే జీవరాశి మనుగడకు ప్రమాదకరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే,ఆర్డిఓ మహేశ్వర్,యువ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు,రాష్ట్ర ఉత్తమ యువజన అవార్డు గ్రహీత సత్తినేని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జక్కని సాయిరాం, మేము సైతం యువ సేన ఫౌండేషన్ చైర్మన్ చకిలం స్వప్న,గొట్టేముక్కుల సుష్మిత రెడ్డి, న్యాయవాది ధీరజ్ స్వచ్ఛంద సంస్థసభ్యులు పాల్గొన్నారు.

# డీజేలకు అనుమతులు లేవు : సి పి. అంబర్ కిశోర్ ఝా

పెద్దపల్లి జిల్లా: ఆగస్టు .23 (వాయిస్ టుడే) గోదావరిఖని: రామగుండం పోలీస్ కమిషనరేట్ క్వార్టర్స్ లో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపెల్లి మంచిర్యాల జోన్ పరిధిలోని అన్ని వర్గాల మత పెద్దలతో గణేష్ చతుర్థి, మిలాద్- ఉన్- నబీ ల పండుగ ల దృష్ట్యా శాంతి సంక్షేమ కమిటీ సమావేశం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఐపిఎస్. నిర్వహించడం జరిగింది. సందర్భంగా సిపి మాట్లాడుతూ.... ప్రతి పండుగ ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని సదుద్దేశంతో అన్ని మతాల పెద్దలతో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. గత సంవత్సరం రామగుండం కమిషనరేట్ పరిధిలో 4786 లో మంచిర్యాల జోన్ పరిధిలో - 2316, పెద్దపెల్లి జోన్ పరిధిలో 2476 వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంవత్సరం వినాయక విగ్రహాల ఏర్పాటు పెరిగే అవకాశం ఉందన్నారు.

వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకునే వారు అన్ని వివరాలతో సంబంధిత పోలీస్ స్టేషన్లో సంప్రదించి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. నమోదు చేసుకున్న వాటి వివరాల ఆధారంగా ఆన్లైన్ చేయడం విగ్రహాలకు జియో ట్యాగింగ్ చేయడం చేస్తామని, నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంతరాలు జరగకుండా శోభయత్ర సాఫీగా సాగేలా రూట్ మ్యాప్ ఏర్పాట్లు పర్యవేక్షిస్తామన్నారు. గణపతి మండపాల వద్ద జరిగే కార్యక్రమాలకు బాధ్యత వహిస్తూ ప్రతి ఒక్క గణపతి మండప కమిటీ అధ్యక్షుడు ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలి.గణేష్ మండపాల వద్ద నిర్మాణ కమిటీలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి నిరంతర నిఘా ఉంటుంది. 24.7 నిరంతరం ప్రతి విగ్రహం వద్ద ఇద్దరు





తప్పనిసరిగా ఉండాలి. పాయింట్ బుక్ ఏర్పాటు చేస్తాం, బ్లూ క్లోట్స్, పెట్రో కార్ వారు చెక్ చేయడం జరుగుతుంది అన్నారు.

మండపాల పేరుతో ఎలాంటి లక్కీ డ్రాలు నిర్వహించకూడదు. అలాగే జూదాన్ని నిర్వహించరాదు. బలవంతపు చందాలు తీసుకోరాదు. గణేశుని మండపాల వద్దకు మద్యం సేవించి రాకుండా కమిటీ నిర్వాహకులు చూసుకోవాలి. ప్రతి మండపం వారు ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించకూడదు. తప్పనిసరిగా విద్యుత్ శాఖ వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి, అనుమతి లేకుండా మండపాలకు విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేయకూడదు. విద్యుత్ కనెక్షన్లు, లైట్ల ఏర్పాటుకు నాణ్యమైన వైర్లను, పరికరాలను వినియోగించాలి మరియు ప్రమాదము జరగకుండా చూసుకోవాలి. , విద్యుత్ షార్ట్ సర్క్యూట్, అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్ కు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలన్నారు.

విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రాంతాల చుట్టూ ప్రక్కల నిమజ్జనం వెళ్లే దారులలో ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా ఉండేలాగా ముందుగానే చూసుకోవాలి. కొంతమంది సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు పుకార్లు ఇతరుల మనోభావాలు దెబ్బతినేలా పోస్టులు పెట్టే అవకాశం ఉందని ప్రజలు వాటి పోస్టులను చూసి సంయమనం పాటించాలని, నిజామా ,అబద్ధమా అని స్థానిక పోలీస్ వారిని అడిగి తెలుకోవాలని అన్నారు. ఏలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే డయాల్ 100, కమీషనరేట్ కంట్రోల్ రూం 8712656597 కానీ లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని సూచించారు.

సోషల్ మీడియా లో అసత్య ప్రచారాలు చేసి మత ఘర్షణలు జరిగేలాగా లా అండ్ ఆర్డర్ సమస్య కు కారణం అయితే అట్టి వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని సీపీ హెచ్చరించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్ని మతాలకు సంబంధించిన సమస్య ఆత్మక ప్రాంతాలను గుర్తించి నిరంతరం నిఘా ఉంచి ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవాలను సంతోషంగా జరుపుకునేలా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సిపి అధికారులను ఆదేశించారు.

గణేష్ నిమజ్జనంతో పాటు, మిలన్ -ఉన్ -నబి పండుగలు రావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పోలీసులు సూచించిన నిబంధనలు కచ్చితంగా పాటించాలని శోభాయాత్ర సమయంలో పోలీస్ శాఖ రోడ్ మ్యాప్ ను అనుసరించాలని పోలీస్ వారికీ శాంతి కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్., పెద్దపల్లి డిసిపి కరుణాకర్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, గోదావరిఖని ఏసిపి ఎమ్ రమేష్, మంచిర్యాల ఎసిపి ఆర్ ప్రకాష్ జైపూర్ ఏసిపి ఏ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, ఏ ఆర్ ఏసి పి ప్రతాప్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, పెద్దపెల్లి సిఐ ప్రవీణ్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్, ఇతర వింగ్స్ ఇన్స్పెక్టర్లు, పీస్ కమిటీ సభ్యులు, అన్ని మతల పెద్దలు పాల్గొన్నారు.



# ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

**విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉల్ నబీ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు : కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్, ఆగస్టు 23(వాయిస్ టుడే): గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉల్ నబీ వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కోరారు. రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉల్ నబీ పండుగ నేపథ్యంలో శాంతి కమిటీ సభ్యులతో, ఏర్పాట్లపై అధికారులతో కలెక్టరేట్ ఆడిటోరియంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ మున్సిపల్,విద్యుత్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో నగరంలో లో-లెవెల్ లో ఉన్న విద్యుత్ తీగలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా గణేష్ నిమజ్జనానికి వెళ్లే రూట్లలో విద్యుత్ తీగల విషయంలో ఆ శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. రూట్ క్లియరెన్స్ సమర్పించాలని అన్నారు. వేడుకల కోసం లైటింగ్,శానిటేషన్, బ్లీచింగ్ వంటి పనులను మున్సిపల్ ఆధ్వర్యంలో పక్కాగా చేపట్టాలని ఆదేశించారు. నిమజ్జన ప్రాంతాల్లో వైద్యాధికారులు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని అన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో షిఫ్ట్ ల వారీగా ఈతగాళ్లను,బోట్ లను ఏర్పాటు చేయాలన్నారు. కంట్రోల్ రూమ్ ను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అగ్నిమాపక, మైనింగ్, ఆర్ అండ్ బి తదితర శాఖల అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు,మిలాద్ ఉల్ నబి పండుగలకు ప్రభుత్వం తరఫున అన్ని ఏర్పాట్లు చేస్తున్నామనిఅన్నారు. వినాయక నిమజ్జనం రోజున సాధ్యమైనంత త్వరగా విగ్రహాలను నిమజ్జన ఉత్సవానికి తరలించాలని కోరారు. విగ్రహాలను నిమజ్జనానికి తరలించే రూట్లలో పూర్తిస్థాయి మరమ్మతులు చేయాలని అధికారులను కోరారు. ముఖ్యంగా మునిసిపల్, ఎలక్ట్రిసిటీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని,ఆ శాఖల సిబ్బందిని షిఫ్టుల వారీగా విధుల్లో ఉంచాలని అన్నారు. గతంలో మాదిరిగానే ఈసారి కూడా గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ ఉంటుందని, మిలాన్ ఉల్ నబి వేడుకలకు ప్రభుత్వం తరఫున అన్ని ఏర్పాట్లు చేస్తామని వెల్లడించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ ఈసారి నగరంలో సుమారు 3300 గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. నిర్వాహకులు పోలీస్ వెబ్సైట్లో గణేష్ మండపం పూర్తి వివరాలు నమోదు చేయాలని, తద్వారా వారికి తగిన సేవలు అందుతాయని తెలిపారు.

# యువత, విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా చూడాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్, ఆగస్ట్ 23(వాయిస్ టుడే): మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, యువత, విద్యార్థులు మత్తుపదార్థాల బారిన పడకుండా చూడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్, మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ అధికారులు సమన్వయంతో మాదకద్రవ్యాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు జిల్లాలో సత్ఫలితాలను ఇస్తున్నాయని అన్నారు. పోలీస్,ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో డ్రగ్స్ మూలాలను పెకిలించి వేయాలని పేర్కొన్నారు. జిల్లాలోని 221 పాఠశాలల్లో,70 వసతి గృహాలు, ఇనిస్టిట్యూషన్లో మత్తుపదార్థాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి 26వేల 700 మంది విద్యార్థులకు అవగాహన కల్పించామని తెలిపారు. మిగిలిన పాఠశాలలు, హాస్టళ్లు, కళాశాలలను సందర్శించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. షీ టీమ్ లను కూడా అవగాహనలో భాగస్వామ్యం చేయాలన్నారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ పోలీసు శాఖ తరఫున గత 7 నెలల్లో 75 కార్యక్రమాలు నిర్వహించి 6550 మంది విద్యార్థులకు మత్తు పదార్థాల అనర్థాలపై అవగాహన కల్పించామని తెలిపారు. డాగ్ స్క్వాడ్ ద్వారా ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. 11 ప్రదేశాల్లో అకస్మాత్తుగా తనిఖీలు చేశామని, 31.360 కేజీల గంజాయిని సీజ్ చేశామని తెలిపారు. 16 కేసులు నమోదు చేసి 39 మందిని అరెస్టు చేశామని వెల్లడించారు. 390 డ్రగ్ డిడక్షన్ కిట్లను తెప్పించామని తెలిపారు. మాదక ద్రవ్యాలు వినియోగిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ పుల్లయ్య, ఆర్డీవోలు మహేశ్వర్,రమేష్ బాబు,జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, పాల్గొన్నారు.



# మానకొండూర్ ప్రభుత్వ బాలుర పాఠశాల ఆవరణలో సైకిళ్ల పంపిణీకి ఏర్పాట్లు

**ఏర్పాట్లను పరిశీలించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

మానకొండూర్,ఆగస్టు 23(వాయిస్ టుడే): మానకొండూరు నియోజకవర్గ పదవతరగతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఈనెల 26న కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా సైకిళ్లను అందించడానికి శ్రీకారం చుట్టారు. మానకొండూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల ఆవరణలో సైకిళ్ల పంపిణీకి ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి ప్రోగ్రాం ఏర్పాట్ల పనులను,సైకిళ్ల పంపిణీ స్థల వేదికను పరిశీలించారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుకునే సరస్వతీ పుత్రులందరికీ, విద్యార్థినీ, విద్యార్థులకు మోడీ కానుకగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదినోత్సవం సందర్భంగా సైకిళ్ల పంపణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఆ ప్రోగ్రాంలో భాగంగానే మానకొండూరు నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్లను ఈనెల 26 తేదిన అందించడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా ఈ కార్యక్రమానికి హాజరై విద్యార్థినీ విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా సైకిళ్లను పంపిణీ చేస్తారని తెలిపారు. ముఖ్యంగా ప్రధానమంత్రి"నరేంద్రమోదీ కానుక" పేరుతో కేంద్ర మంత్రి బండి సంజయ్ స్వయంగా వివిధ సంస్థల నుండి సేకరించిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్సార్) నిధులతో ఈ సైకిళ్లను కొనుగోలు చేసి పేద విద్యార్థులకు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో దాదాపు 20 వేల సైకిలను కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ విద్యార్థినీ విద్యార్థులకు అందజేసే మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మొత్తం 20 వేల సైకిళ్లను దశలవారీగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే విద్యార్థినీ విద్యార్థులు పేద కుటుంబం నుండి వచ్చిన వాళ్లే అధిక శాతం ఉంటారని,ఆ పిల్లలు తమ ఇంటి నుండి స్కూల్ దాకా వెళ్లడానికి తగిన రవాణా సౌకర్యాల్లేక,ఆటోలు,బస్సులు వెళ్లే స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విద్యార్థుల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని టెన్త్ బాలబాలికలకు రవాణా ఇబ్బంది ఉండకూడదనే సదుద్దేశంతో బండి సంజయ్ కుమార్ ప్రధాని మోదీ కానుకగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి , బీజేపీ జిల్లా ప్రధాన కర్యదర్శి మాడ వెంకట్ రెడ్డి ,పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు,జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి , రంగు భాస్కరాచారి,దండు కోమురన్న ,మానకొండూరు మండల బిజెపి అధ్యక్షులు కంది రాజిరెడ్డి పాల్గొన్నారు




# దేశం గర్వించదగ్గ మహోన్నతమైన వ్యక్తి సురవరం సుధాకర్ రెడ్డి

**సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్**

కరీంనగర్,ఆగస్టు 23(వాయిస్ టుడే): భారత కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు అందరికీ మార్గదర్శకులు, దేశం గర్వించదగ్గ మహోన్నతమైన గొప్ప వ్యక్తి సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి అని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ కొనియాడారు. శుక్రవారం రాత్రి అనారోగ్య కారణాలవల్ల సురవరం సుధాకర్ రెడ్డి మృతి చెందడంతో సిపిఐ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో సుధాకర్ రెడ్డి చిత్రపటానికి సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ భారత దేశ రాజకీయాలలో విలువలతో కూడిన రాజకీయాలు చేసి,విద్యార్థి దశనుండే ఉద్యమాల వైపు నడిచి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర,జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా,ఏఐవైఎఫ్ జాతీయ అధ్యక్షుడిగా పనిచేసి ఎన్నో విద్యార్థి యువజన మిలిటెంట్ పోరాటాలు నిర్వహించిన మార్గదర్శకులు సుధాకర్ రెడ్డి అని,భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని,జిల్లాస్థాయి నుండి రాష్ట్ర కార్యదర్శిగా,జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని, రెండు పర్యాయాలు నల్గొండ పార్లమెంటు సభ్యులుగా గెలుపొంది పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవలు అందించారని,జాతీయస్థాయిలో అనేక సంస్కరణలు చట్టాలను తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారని, జాతీయ, అంతర్జాతీయ స్థాయి రాజకీయ, సామాజిక,ఆర్థిక విషయాలన్నింటిపై సంపూర్ణ అవగాహన కలిగిన గొప్ప మేధావి అని,నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస విడిచే వరకు కమ్యూనిస్టు పార్టీ నేతగా జీవించి నేటితరం వారందరికీ ఆదర్శప్రాయులుగా నిలిచిన సుధాకర్ రెడ్డి మరణం యావత్ భారత దేశ ప్రజానీకానికి కార్మిక వర్గానికి కమ్యూనిస్టు శ్రేణులకు తీరని లోటని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కమ్యూనిస్టులంతా కృషిచేయాలని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, కసిరెడ్డి సురేందర్ రెడ్డి,గూడెం లక్ష్మీ, జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, కటికరెడ్డి బుచ్చన్న యాదవ్,న్యాలపట్ల రాజు,బీర్ల పద్మ,బూడిద సదాశివ, ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బావండ్లపెల్లి యుగేందర్, ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మచ్చ రమేష్,రామారపు వెంకటేష్, నాయకులు సంతోష్ చారి, కొమురయ్య, సత్యం, రమేష్, హేమంత్, మురళి,సాంబయ్య,సందీప్ రెడ్డి, సంపత్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలి లబ్ధిదారుల ఎంపిక వేగవంతం చేయాలి

**గృహ నిర్మాణ సంస్థ సమీక్షలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



కరీంనగర్,ఆగస్టు 23(వాయిస్ టుడే): జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని,ఆ దిశగా లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ సహకరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ పథకం అమలుపై కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో హౌసింగ్, ఆర్ అండ్ బి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పైలెట్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నూరు శాతం పూర్తి చేయాలని, గృహప్రవేశాలకు సిద్ధం చేసేలా చూడాలని సూచించారు. జిల్లాలో 3499 ఇండ్ల నిర్మాణం వేగంగా జరుగుతోందని,తుది దశకు చేరేలా లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందించాలని అన్నారు. మార్కౌట్ పూర్తయిన ఇల్లు ప్రారంభించేలా చూడాలన్నారు. పద్మ నగర్, హుజురాబాద్,జమ్మికుంటలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాన్ని సమీక్షించారు. ఇక్కడ మౌలిక వసతులు త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్,ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఇళ్ల స్థలం లేకుండా ఇందిరమ్మ ఇల్లు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు కోసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే,హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ రాజేశ్వర్,ఆర్ అండ్ బి ఈఈ నరసింహ చారి,డి.ఈ శ్రీకాంత్, ఏ.ఈ రాజశేఖర్ పాల్గొన్నారు.



# ప్రాథమిక, అంగన్వాడీ చిన్నారులకు ఆటల పోటీలు

కరీంనగర్, ఆగస్టు 23(వాయిస్ టుడే): జాతీయ క్రీడా దినోత్సవ వారోత్సవాల ప్రారంభోత్సవం సందర్భంగా సప్తగిరి కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక, అంగన్వాడి చిన్నారులకు ఆటలు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడి చిన్నారులు,ప్రాథమిక పాఠశాల విద్యార్థుల రన్నింగ్ పోటీని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జెండా ఊపి ప్రారంభించారు. రన్నింగ్ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం సాధించిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ మెడల్స్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా అధికారి శ్రీనివాస్ గౌడ్,ఒలంపిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్దన్ రెడ్డి, సిడిపిఓ సబిత, జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి, విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి పాల్గొన్నారు.



# శిఖం భూమిని కబ్జా చేసిన సెయింట్ జార్జి ఇంటర్నెషన్ స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టాలి: బండారి శేఖర్

కరీంనగర్,ఆగస్టు 23(వాయిస్ టుడే): కరీంనగర్ శివారు రేకుర్తి గ్రామంలో శిఖం భూములు కబ్జా చేసి రహదారి కోసం తీసిన కాందాకాన్ని పూడ్చినా సెయింట్ జార్జి ఇంటర్నెషన్ స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టాలని బండారి శేఖర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూదేవాదయాల భూములు మరియు ప్రభుత్వ కుంట శిఖం భూమినీ కబ్జాచేసి రహదారి ఏర్పాటు చేయడాన్ని కొత్తపల్లి రెవిన్యూ అధికారులు గుర్తించి రహదారికి కాంతుకలు తీసి మూసివేస్తే సెయింట్ జార్జి ఇంటర్నెషన్ స్కూల్ యాజమాన్యం మాత్రం అధికారులను దిక్కరించి కందకాన్ని పూడ్చివేయడం దుర్మార్గమని అన్నారు .ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# మంత్రి పొన్నం ఆద్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల బహుకరణ



కరీంనగర్, ఆగస్టు 23(వాయిస్ టుడే): రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యవేక్షణలో తయారు చేయించిన మట్టి గణపతుల మరియు మొక్కలు,కుంకుమ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,పోలీస్ కమిషనర్, అడిషనల్ కలెక్టర్ అశ్విని తనజీ, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ కి బహుకరించిన పిసిసి రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ పొన్నం సత్యం, దేవేందర్ పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్లు ,రాజీవ్ యువ వికాస్, కొత్త ఆసరా పెన్షన్‌లు అమలు చేయాలి

**కొత్తపల్లి బీజేపీ నాయకులు**

కరీంనగర్,ఆగస్టు 23(వాయిస్ టుడే): ఇందిరమ్మ ఇళ్లు,రాజీవ్ యువ వికాస్, కొత్త ఆసరా పెన్షన్ లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కొత్తపల్లి రూరల్ బిజెపి మండల శాఖ అధ్యక్షులు కుంట తిరుపతి ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ ధర్నాను ఉద్దేశించి కుంట తిరుపతి మాట్లాడుతూ మోస పూరిత హామీలను ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం అయిందన్నారు. నిరుపేదలను కాంగ్రెస్ సర్కార్ తీవ్రంగా మోసం చేసిందన్నారు. నిరుపేదల పైన కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే స్పందించి అర్హులైన ప్రతీ పేదవారికి ఇందిరమ్మ గృహం,దరఖాస్తు చేసుకున్న నిరుద్యగులందరికీ రాజీవ్ యువవికాస్ లబ్ది చేకూర్చాలన్నారు. వితంతువులు,వికలాంగులు కొత్త పెన్షన్ లు మంజూరు కోసం నిరీక్షి స్తున్నారన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేని పక్షాన ప్రజలను మమేకం చేసి ఉద్యమించడానికి బిజెపి సిద్ధంగా ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ వేముల అనిల్ కుమార్,మాజీ మండల అధ్యక్షులు కడార్ల రతన్ కుమార్, సీనియర్ నాయకులు జవ్వాజి రమేష్ ,సోమినేని కర్ణాకర్ , బోనాల నరేష్ ,కడారి శ్రీనివాస్,పోర్తి అనిల్ కట్ల శ్రీనివాస్ బైరెడ్డి వంశీ, మెరుగు మల్లేశం ,బోయినీ మహేందర్ , ఉప్పు ప్రశాంత్,ఆరే నరేష్, చిన్నబోయిన శ్రీనివాస్, సంపత్ చారి, జిందం సుకుమార్, బోనాల అంజన్న, నార్ల రాములు,కట్ల వెంకటేష్,గ్రామాల బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.



# వివేకానంద ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల రక్తదానం

కరీంనగర్,ఆగస్టు 23(వాయిస్ టుడే): స్థానిక వివేకానంద డిగ్రీ మరియు పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ బ్రహ్మకుమారిస్ సోషల్ సర్వీసింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో వారి అభ్యర్థన మేరకు కళాశాలకు చెందిన 7 గురు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ రక్తదానం చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం ద్వారా ప్రాణాలను రక్షించవచ్చని ప్రతి యువకుడు సంవత్సరంలో కనీసం ఒక్కసారి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో వాలంటీర్స్ ని కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ధనపురి సాగర్,బి మహేశ్,ఏ సి ఓ బండి సంపత్ కుమార్ ఏవో బండి శ్రవణ్ కుమార్ అధ్యాపకులు అభినందించారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మనసేత్రం
హైదరాబాద్
ఆదివారం, 24 ఆగష్టు 2025

# వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

## ఉత్సవాలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ



రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 23, (వాయిస్ టుడే): సిరిసిల్లలో వినాయక నిమజ్జనానికి పకడ్బందీగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నవరాత్రి ఉత్సవాలు, వినాయక నిమజ్జనం, మిలాద్ ఉన్ నబి పండుగల సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పీస్ కమిటి సమావేశాన్ని ఎస్పీ మహేష్ బి గీతే తో కలిసి నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, సెప్టెంబర్ 5న మిలాద్ ఉన్ నబి పండుగ, ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 6 వరకు జరిగే గణేష్ నవరాత్రి ఉత్సవాలు, వినాయక నిమజ్జనం కార్యక్రమాలు సిరిసిల్ల జిల్లాలో ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

సెప్టెంబర్ 4న వేములవాడలో, సెప్టెంబర్ 6న సిరిసిల్లలో వినాయక నిమజ్జనం జరగాలని, దానికి తగిన విధంగా రెవెన్యూ,, నీటిపారుదల, పోలీస్ ఫిషరీస్ , ఇతర శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గణేష్ మండపాలకు నిమజ్జనం రోజు విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఎటువంటి కోతులు లేకుండా కొనసాగాలని, నిమజ్జనం పాయింట్ల వద్ద పవర్ జనరేటర్ లను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకోవాలని, గణేష్ విగ్రహం నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని, నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సిరిసిల్ల, వేములవాడ ప్రాంతాల్లో గణేష్ నిమజ్జనం జరిగే ప్రదేశాలలో 3 చొప్పున క్రేన్లు, 10 మంది చోప్పున గజ ఈతగాళ్లను సిద్ధం చేయాలని అన్నారు. నిమజ్జనం వద్ద అగ్ని ప్రమాదాలను నివారించేందుకు సిరిసిల్ల పట్టణంలో 1, వేములవాడ పట్టణంలో 1 అగ్నిమాపక వాహనం, ఇతర ప్రాంతాలకు టూ వీలర్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. నిమజ్జనం జరిగే రోజు లిక్కర్ షాప్ మూసి వేయాలని అన్నారు. గణేష్ నిమజ్జనం పాయింట్ల వద్ద పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయాలని, బృందాలను అందుబాటులో పెట్టుకోవాలని , త్రాగునీటి సరఫరా, లైటింగ్, బ్యారికేడ్ల ఏర్పాటు, మొబైల్ టాయిలెట్ వంటి సదుపాయాలను కల్పించాలని అన్నారు. వినాయక నిమజ్జనానికి వినియోగించే వాహనాలను ముందస్తుగా రవాణా శాఖ అధికారి సర్టిఫై చేయాలని, ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన మేర బందోబస్తు ఏర్పాటు చేయాలని, గణేష్ నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టు దిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. వినాయక మండపాల వద్ద సరైన లైటింగ్ సౌకర్యం కల్పించాలని పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వినాయక నిమజ్జనానికి అనువైన ప్రాంతాలను పంచాయతీ కార్యదర్శులు ఇతర సిబ్బంది సహకారంతో గుర్తించాలని కలెక్టర్ పంచాయతీ అధికారిని ఆదేశించారు.

నిమజ్జనం పాయింట్ల వద్ద అంబులెన్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. నిమజ్జనం ఏర్పాట్లు పకడ్బందీగా జరగాలని కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సహకారంతో కలిసికట్టుగా అందరూ సహకరించి పండుగ వాతావరణంలో గణేష్ ఉత్సవాలను, మిద్ ఉల్ నబీ పండుగ నిర్వహించేలా చూడాలని కలెక్టర్ అన్నారు. జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూ, మిలాద్ ఉన్ నబి, గణేష్ నిమజ్జనం కలిసి వస్తున్న నేపథ్యంలో మతసామరస్యం దెబ్బతినకుండా పకడ్బందీ భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్వేషాలు రెచ్చగొట్టే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో ముస్లిం మత పెద్దలు ఉత్సవ కమిటీ సభ్యులు సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

## యూరియా కోసం రైతన్నల ఎదురుచూపులు

### కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్నదాతల హరిగోస



వేములవాడ, ఆగస్టు 23, (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లాలో అన్నదాతలకు చుక్కలు చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా లేక రైతన్నలు అవస్థలు పడుతున్న జిల్లాలో పట్టించుకునే నాథుడే లేడు జిల్లాలో సన్న, చిన్న కారు రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నా అంటి ముట్టనట్టు వ్యవహరిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి రైతులకు కష్టాలు తప్పడం లేదనడంలో ఎలాంటి సందేహం లేదు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకీ వచ్చినప్పటి నుండి ప్రతి విషయం లో రైతులను మోసం చేస్తూనే ఉందని, జిల్లాలో నేడు యురియా అందక రైతులు నరకయాతన అనుభవిస్తున్నారు. రాత్రానక పగలనక దుకానాలా దగ్గర పడిగాపులు కాస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టింపు లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వరి నాట్లు ఏసుకొని రోజుల తరబడి నిరీక్షణ తప్పడం లేదని యూరియా కోసం కండ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నా ఇప్పటి వరకు యూరియా బస్తాలు అందక ముప్పు తిప్పలు పడక తప్పడం లేదని సకాలంలో ఎరువులు వేయకుంటే మొక్కల ఎదుగుదల లేక దిగుబడి తగ్గుతుందని రైతులు లబోదిబో అని మొత్తుకుంటున్న వ్యవసాయ శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో యూరియా బస్తాలు తెప్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రైతులు మండిపడుతున్నారు. ఒకపక్క వ్యవసాయ పనులను పక్కన పెట్టి యూరియా కోసం దుకాణాల చుట్టూ పరుగులు పెడుతున్న అన్నదాతల కష్టాలు యూరియా అందాక రోజులు గడుస్తున్నా కొద్ది రైతుల గుండెల్లో గుబులు పుట్టిస్తుంది. కేసీఆర్ ప్రభుత్వం హయాంలో యురియా కొరత అనే సమస్య రాలేదని, గ్రామాలలో రైతులకు సరిపడే అంత యురియా పంపిణి చేశారని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అసలు అన్నదాతలను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సకాలంలో యూరియా అందించాలని లేకుంటే జిల్లా వ్యాప్తంగా రైతులందరం కలిసి ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని హెచ్చరిస్తున్న రైతులు.



## సమీకృత మార్కెట్ పనులు త్వరగా పూర్తి చేయాలి

### మాజీ మేయర్ సునీల్ రావు

కరీంనగర్,ఆగస్టు 23(వాయిస్ టుడే): కాశ్మీర్ గడ్డ రైతు బజార్ సమీకృత మార్కెట్ నిర్మాణంను నాణ్యతతో వేగవంతంగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని బీజేపి నాయకులు,మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు కాంట్రాక్ట్ ఏజెన్సీకి తెలిపారు.కరీంనగర్ లో కాశ్మీర్ గడ్డ రైతు బజార్ మార్కెట్ ను సందర్శించారు.నగరపాలక సంస్థకు చెందిన రూ 10 కోట్ల నిధులతో అభివృద్ధి చేస్తున్న వెజ్ %డ%నాన్ వెజ్ మార్కెట్ అభివృద్ధి పనులను తనిఖీ చేసి పరిశీలించారు.ప్రస్తుతం మార్కెట్ భవనం స్లాబ్ నిర్మాణం పనులు చేపట్టడంతో వాటిని తనిఖీ చేసి పరిశీలించారు.ఏజెన్సీ కాంట్రాక్టర్ ను పనులు జరుగుతున్న తీరుపై పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. పలు సూచనలు చేస్తూ కాంట్రాక్టర్ కు తెలిపారు.ఈ సంధర్భంగా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ కాశ్మీర్ గడ్డ సమీకృత మార్కెట్ నిర్మాణం నాణ్యతతో పూర్తిచేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తేవాలన్నారు. ఇప్పటికే మార్కెట్ నిర్మాణం పనులు చాలా ఆలస్యం అయ్యాయని వేగవంతంగా పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. డిజైన్ మ్యాప్ లో పొందుపరిచిన ప్రకారం సమీకృత మార్కెట్ లో వసతులు, సౌకర్యాలను కల్పిస్తూ పనులు చేయాలని కోరారు. ఇందులో సెల్లార్ నిర్మాణం కూడ చేపడుతున్నా నేపథ్యంలో వరద నీరు సెల్లార్ లోకి వెళ్లకుండ నిర్మాణంలో తగిన జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు.చాలాకాలంగా రైతుబజార్ మార్కెట్ ప్రఖ్యాతి గాంచింది కాబట్టి వినియోగదారులు అధికంగా మార్కెట్ కు రావడం జరుగుతుందని,వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమీకృత మార్కెట్ నిర్మాణం చేయాలన్నారు.రైతుబజార్ కు వచ్చే ప్రజలకు, మార్కెట్ లో కూరగాయలు అమ్మకాలు చేసే వ్యాపారుల కోసం అన్నిరకాల సౌకర్యాలు కల్పించి, స్త్రీలకు, పురుషులకు వేరు వేరుగా మాడ్రన్ మాడల్ లో మరుగుగొడ్ల నిర్మాణం చేపట్టాలని అన్నారు. సమీకృత మార్కెట్ పనులను ఆరుమాసాల్లో పూర్తిచేసి ప్రజలకు వినియోగంలోకి తేవాలని అన్నారు. నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు కూడ సమీకృత మార్కెట్ నిర్మాణం సమయంలో తప్పనిసరిగా పర్యవేక్షణ చేయాలని, అధికారుల పర్యవేక్షణలోనే పనులు పూర్తి చేయాలన్నారు. భవన నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, మాజీ కార్పోరేటర్ తుల శ్రీదేవి- చంద్రమౌళి, ఏజెన్సీ కాంట్రాక్టర్ పాల్గొన్నారు.



## జనహిత పాదయాత్ర స్థలాన్ని పరిశించిన ఎంఎల్ఏ లు

గంగాధర, ఆగస్టు 23(వాయిస్ టుడే): కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్,టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా జరగనున్న జనహిత పాదయాత్ర చేపట్టనున్న స్థలాన్ని చొప్పదండి ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం, రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, వెలిచాల రాజేందర్ రావు,సూడ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,జిల్లా నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ లు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



## అభివృద్ధిలో భాగస్వామ్యం కాండి

### 6 కోట్లతో రోడ్డు వెడల్పు పనులకు శంకుస్థాపన

### రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ ఆగస్టు 23, (వాయిస్ టుడే): వేములవాడ పట్టణ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వేములవాడ పట్టణంలో రోడ్డు వెడల్పు పనులకు ఆదివారం శంకుస్థాపన చేయడం జరుగుతుందని అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కోరారు. వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ వేములవాడ పట్టణ ప్రజలు, రాజన్న భక్తులు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న రోడ్డు వెడల్పు పనులు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. రోడ్డు వెడల్పులో స్థలాలు కోల్పోయిన నిర్వాసితుల త్యాగం మరువలేనిదని వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తుందని వారికి ఇప్పటికే 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించడం జరిగిందని తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధి తో పాటు వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మిదిగా శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. మూలవాగులో గుడి చెరువులో మురికి నీరు కలవకుండా సుమారు తొమ్మిది కోట్లతో ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరుగుతుందన్నారు. వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేస్తామని రాజన్న భక్తులు ప్రజలు వేములవాడ పట్టణంలో దిగగానే ఒక ఆహ్లాదకరమైన వాతావరణం వారికి కనిపించేలా అభివృద్ధి చేస్తానని తెలిపారు.

పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, 10 సంవత్సరాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న ఇందిరమ్మ ఇల్లు నూతన రేషన్ కార్డుల మంజూరు సన్న బియ్యం పంపిణీ వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నామన్నారు. వేములవాడ పట్టణ పరిధిలో అడుగు స్థలం లేని సుమారు 144 మందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని త్వరలోనే మిగతా వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో కాగితాలకు అభివృద్ధి పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పనులను ప్రారంభం చేయడం జరుగుతుందని తెలిపారు. వేములవాడ పట్టణ రాజన్న ఆలయ అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న జనహిత పాదయాత్రను విధానార్ధం చేయండి

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి మహేశ్వర్



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 23: చొప్పదండి నియోజకవర్గం లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో ఆదివారం తలపెట్టిన జనహిత పాదయాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి తెలిపారు . అలాగే బోయినపల్లి మండలంలోని కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి వర్గ విభేదాలు తెలిపారు. బోయినపల్లి లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో చొప్పదండి నియోజకవర్గం లోని గంగాధర మండల ఉప్పరి మల్లెల నుండి మధురానగర్ వరకు జరహిత పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు ఈ పాదయాత్రకు రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణులు హాజరైతున్నందున బోయిన్పల్లి మండలం నుండి అధిక సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. బోయిన్పల్లి కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు ఉన్నాయని ప్రతిపక్ష పార్టీలు రాద్ధాంతం చేస్తున్నాయని కానీ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పనిచేస్తున్నామని ఎలాంటి విభేదాలు లేవని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పిట్టల రమేష్, నాయకులు కొప్పుల నగేష్, ద్యావ మహిపాల్ రెడ్డి, నల్లమోహన్, బోయిని పరుశురాం,తదితరులు ఉన్నారు

## బోయినపల్లి ఎస్సైగా రమాకాంత్



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 23 బోయినపల్లి ఎస్సైగా రమాకాంత్ ను రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే నియమిస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ పనిచేసిన ఎస్సై రాజ్ కుమార్ ను డిసిఆర్బి కి బదిలీ చేయగా గంభీరావుపేటలో పనిచేస్తున్న రమాకాంత్ ను బోయినపల్లికి బదిలీ చేస్తున్నట్లు ఉత్తర్వులో పేర్కొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండంటి పసిబిడ్డ ప్రసవం

### పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చిన స్రవంతి...

### వైద్య బృందాన్ని అభినందిస్తున్న మండల ప్రజలు..



చిగురుమామిడి, ఆగష్టు 23 (వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం పీచుపల్లి గ్రామానికి చెందిన వంగ స్రవంతి చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చారు. ఉదయం 5గంటలకు పురిటి నొప్పులతో ఆసుపత్రికి వచ్చిన స్రవంతికి డాక్టర్ ప్రిసిల్ల, వైద్య సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి సాధారణ కాన్పు చేశారు. ఈ కాన్పులో పండంటి ఆడ బిడ్డకు జన్మనివ్వగా పాప 2.5 కిలోలు ఉందని, తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారని డాక్టర్ తెలిపారు. విజయవంతంగా డెలివరీ చేసిన వైద్య సిబ్బందిని మండల ప్రజలు అభినందిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజలకు నమ్మకంగా ఉండాలని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకూడదని మండల ప్రజలు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సంతోష్, సూపర్వైజర్ చంద్రకళ, పద్మ, స్టాఫ్ నర్స్ సునీత, దీపిక, సుజాత, ఏఎన్ఎం మాలతీ, ఆశ వర్కర్ అంజలి తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ సందర్శించిన పలువురు ప్రముఖులు



నాగార్జునసాగర్ ఆగస్టు 23 వాయిస్ టుడే ప్రతినిధి: అంతర్జాతీయ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ ను శనివారం నాడు పలువురు ప్రముఖులు సందర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భీమిలి నియోజకవర్గ శాసనసభ సభ్యులు శ్రీనివాసరావు, ప్రముఖ సినీ నటులు ఒసేయ్ రాములమ్మ సినిమా ఫేమస్ యాక్టర్ అశోక్ కుమార్ లు తమ మిత్రబృందంతో కలిసి సాగర్ ని సందర్శించారు. సాగర్ సందర్శనలో భాగంగా నాగార్జున సాగర్ ప్రధాన డ్యామ్ ను, ఎత్తిపోతల జలపాతాన్ని సందర్శించారు. అనంతరం తెలంగాణ టూరిజం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బుద్ధ వనం లోని బుద్ధ చరిత వనం, జాతకవనం, ధ్యానవనం, స్తూప వనాలను సందర్శించిన అనంతరం మహా స్తూపం లోని ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతిని వెలిగించారు. వీరికి బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రులు ఘనంగా స్వాగతం పలికి బుద్ధవనం కండువాలతో సత్కరించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ సాగర్ డ్యాం వివరాలను, బుద్ధవనం విశేషాలను వివరించారు. వీటితోపాటు రెవెన్యూ ప్రోటోకాల్ ఆఫీసర్ దండ శ్రీనివాస్ రెడ్డి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ అబ్బాస్, తిరుమలగిరి సాగర్ ఎస్సై వీరశేఖర్. తదితరులు ఉన్నారు.

# గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరి

## అధికారులతో జిల్లా ఎస్పీ జానకి సమీక్ష సమావేశం



వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా ఆగస్టు 23 : పాలమూరు పోలీసు నేర సమీక్ష సమావేశం న్యాయం, శిక్షల శాతం పెంపుగా రాబోయే వినాయక చవితి పండగ సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు, ప్రజల సహకారం ఎస్పీ డి జానకి కోరారు. జిల్లా పోలీసు కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్పీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా నమోదైన అన్ని కేసుల్లో సమగ్ర విచారణ చేపట్టి నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలని ఎస్పీ పేర్కొన్నారు. ఎస్సీ/ఎస్టీ యాక్ట్, ఉమెన్ అగైనెస్ట్ కేసులు మరియు పోక్సో కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు పెండింగులో ఉన్న కేసుల పరిష్కారానికి సంబంధిత పోలీసు అధికారుల నుంచి వివరాలు సేకరించి త్వరితగతిన డిస్పోజల్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి కేసును పకడ్బందీగా ఇంటరాగేషన్ రిపోర్టులు తయారు చేసి కోర్టులో సమయానికి చార్జ్ షీట్లు దాఖలు చేయాలని అన్నారు. బాధితులకు న్యాయం చేయడమే కాకుండా నిందితులకు శిక్షలు పడే శాతం పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుని మర్యాదపూర్వకంగా స్వాగతించి తగిన సేవలు అందించాలని తెలిపారు. న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ తీర్పులు త్వరగా వెలువడేలా కృషి చేయాలని సూచించారు. హాట్‌స్పాట్‌లుగా గుర్తించిన ప్రదేశాల్లో భద్రతా చర్యలు బలోపేతం చేయాలని తెలిపారు. బ్లూ కోల్ట్స్ సిబ్బంది పాయింట్ బుక్స్ తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహించాలని అన్నారు . పట్టణాలు, గ్రామాలలో సీసీ కెమెరాలు సరిగా పనిచేస్తున్నాయా లేదో గుర్తించి వాటిని అందుబాటులోకి తేవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా సీసీ కెమెరాల సంఖ్య పెంచేందుకు ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి నిందితుడి ఫింగర్ ప్రింట్స్ తీసుకోవడానికి పాపిలాన్ డివైస్‌ను వినియోగించాలని తెలిపారు. సైబర్ నేరాల విషయంలో బ్లాక్ అయిన అమౌంట్లకు తప్పనిసరిగా కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. గ్రామాలు, పాఠశాలలు, కళాశాలలో సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు కార్యక్రమాలు లో పోలీస్ సిబ్బంది క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించి ప్రజల విశ్వాసం గెలుచుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా గంజాయి, డ్రగ్స్ వంటి అక్రమాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని ఆదేశించారు. అధికారుల పనితీరును సమీక్షించి ప్రతి స్థాయిలో పనితీరు మెరుగుపరచాలని సూచించారు. ప్రతి కేసులో న్యాయసమ్మతంగా పారదర్శక విచారణ జరగాలని ఎస్పీ అన్నారు. చవితి పండుగ. ఆన్లైన్లో అప్లికేషన్ చేసుకోవాలి గణేష్ పండగను సందర్భంగా శాంతి భద్రతా చర్యలు కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. పట్టణాలు, గ్రామాల్లో ట్రాఫిక్ నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విగ్రహాల నిమజ్జనానికి ప్రత్యేక మార్గదర్శకాలు అమలు చేయాలని సూచించారు. పండుగ సందర్భంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సోషల్ మీడియా పర్యవేక్షణ పెంచి అపోహలు, తప్పు ప్రచారాలను అరికట్టాలని తెలిపారు. పండుగ నిర్వహణలో ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని సూచించారు. సీసీ కెమెరాల ద్వారా పండుగ ప్రదేశాలను పర్యవేక్షించాలన్నారు. అత్యవసర సందర్భాల కోసం హెల్ప్‌లైన్ నంబర్లు ప్రజలకు అందుబాటులో ఉంచాలని తెలిపారు.



## బీసీ రిజర్వేషన్ పై అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలి

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్ నగర్ నియోజకవర్గం అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్

హుజూర్ నగర్ ఆగస్టు 23 ( వాయిస్ టుడే ప్రతినిధి): బీసీల రిజర్వేషన్ పట్ల అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని బీసీ భవన్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ధూళిపాల శ్రీనివాస మాట్లాడుతూ బీసీలకు 42/ శాతం రిజర్వేషన్ ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది అని బిసి బిల్లుపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాలని ఎట్టి పరిస్థితుల్లో పార్టీల పరమైన వైరుధ్యాలతో బీసీలకు అన్యాయం చేయవద్దని ఆయన కోరారు. జనాభాలో 52 శాతం ఉన్న బీసీలకు రాజ్యాంగపరంగా అందవలసిన వాటా అందలేదని ఇప్పటికైనా అన్ని పార్టీలు బీసీల పట్ల సముచితమైన నిర్ణయం తీసుకొని రిజర్వేషన్ కు మద్దతు ఇవ్వాలని కోరారు. అనంతరం జాతీయబీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ మండల ప్రధాన కార్యదర్శిగా ఎరగని గురుస్వామి గౌడ్, గోపాలపురం యూత్ అధ్యక్షుడిగా చికూరి అశోక్ గౌడ్, హుజూర్నగర్ పట్టణంలోని 20 వార్డు అధ్యక్షుడిగా గొట్టే ఆంజనేయులు, 28 వ వార్డు ప్రధాన కార్యదర్శిగా ఆవుల వెంకటేశ్వర్లు గౌడ్ ను, 26వ వార్డు అధ్యక్షుడిగా సంగిశెట్టి వెంకటేశ్వర్లు ను నియమిస్తూ నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం మహిళా ప్రధాన కార్యదర్శి రావూరి ఇందిరమ్మ, పట్టణ ఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి, మర్రిగూడెం గ్రామ అధ్యక్షులు కడియాల అశోక్ , లక్కవరం గ్రామ అధ్యక్షుడు ఓరుగంటి మధు,వార్డు మహిళా అధ్యక్షులు ముత్యం నాగమణి, సురభి వాణి, కంబాల సీతమ్మ, సరస్వతి, కే సీతమ్మ, కంచర్ల కుంట్ల లలిత, గంజి శివ, కొట్టు శేఖర్ ,శెట్టి శ్రీనివాస్, కొత్తూరి బ్రహ్మచారి, హనీఫ్, వేముల అఖిల్, వట్టి కూటి శ్రీనివాస్ గౌడ్, నిమ్మన గోటి శివ,మేకల సైదయ్య, శివ, కర్నే కృష్ణ, పిల్లి శివ, జక్కుల వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

### న్యాయమూర్తులు రాధాకృష్ణ చౌహాన్, మారుతీ ప్రసాద్, ఆయేషా సరీనా



హుజూర్ నగర్ ఆగస్టు 23 ( వాయిస్ టుడే ప్రతినిధి): యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణ చౌహాన్ అన్నారు. శనివారం హుజూర్ నగర్ పట్టణంలోని ప్రియదర్శని డిగ్రీ కళాశాలలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. మాదక ద్రవ్యాలను వినియోగించడం, అమ్మడం, కొనడం, నిల్వ చేయడం చట్ట విరుద్ధమన్నారు. అందుకు పాల్పడిన వారికి కఠిన శిక్షలు విధించబడతాయి అన్నారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మారుతీ ప్రసాద్ మాట్లాడుతూ బాల్య వివాహాలు జరిపించటం చట్ట విరుద్ధమన్నారు. అందుకు పాల్పడిన వారికి కఠిన శిక్షలు విధించబడతాయన్నారు. 18 సంవత్సరాలు నిండిన అమ్మాయి, 21 సంవత్సరం నిండిన అబ్బాయి వివాహానికి అర్హులన్నారు. బాల్య వివాహాలలో పాల్గొన్న వారికి కూడా శిక్షలు విధించబడతాయన్నారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన మాట్లాడుతూ మైనర్ బాలికలపై లైంగిక వేధింపులను నివారించడానికి ఫోక్సో చట్టం రూపొందించబడి 2012 వ సంవత్సరం నుండి ఆది అమలులోకి వచ్చింది అన్నారు. మైనర్ బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తులు ఏ స్థాయిలో ఉన్న యావజ్జీవ కారాగార శిక్ష, ఉరి శిక్ష లాంటి కఠిన శిక్షలు విధించబడతాయన్నారు. బాలికలు మోసగాళ్ల మోసపూరిత మాటలకు, భౌతిక వ్యామోహాలకు లోను కాకుండా సంయమనం పాటిస్తూ భవిష్యత్తులో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్య సాధన కొరకు కృషి చేయాలని ఆమె సూచించారు. ఆయా కార్యక్రమాలలో ఆయా పాఠశాలల అధిపతులు పశ్య శ్రీనివాసరెడ్డి, నర్సిరెడ్డి, శ్రీనివాసరావు, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, సుంకర ప్రదీప్తి, పాలేటి శ్రీనివాసరావు, కొట్టు సురేష్, షేక్ సైదా హుస్సేన్, ఏజీపీలు రేణుకా దేవి, సురేష్ కుమార్, న్యాయశాఖ సిబ్బంది వేముల అనిత, భూక్య సుశీల, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ కళాశాలకు మా భూములు ఇవ్వం

### ఆర్డీఓ కార్యాలయం ముందు రైతుల నిరసన

హుజూర్‌నగర్ ఆగస్టు 23 ( వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ పట్టణంలోని మఠంపల్లి రోడ్ మగ్దూంనగర్ వద్ద సర్వే నెంబర్ 1041 ఉన్న భూమిలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్ నగర్ కు మంజూరు చేసిన వ్యవసాయ కళాశాల నిర్మాణం కోసం భూ సర్వే చేస్తున్న అధికారులను 1041 సర్వేలో ఉన్న భూమిలో సాగు చేసుకుంటున్న రైతులు శనివారం అడ్డుకున్నారు. వ్యవసాయ కళాశాల నిర్మాణం కొరకు ఎట్టి పరిస్థితుల్లో మా భూములు ఇవ్వామన్నారు. 1041 భూములలో అరెకరము, ఎకరం, రెండు ఎకరాలకు మించిన రైతులమే సాగు చేసుకుంటున్నామని, మేము సుమారు 60 సంవత్సరాల నుండి వ్యవసాయం చేసుకుంటూ జీవనాధారం సాగిస్తున్నాము. నాగార్జునసాగర్ ఎడమ కాలువ విడుదలైనప్పటి నుండి మా తాతలు తండ్రులు ఆ కాలం నుండే వారు వ్యవసాయం చేస్తూ జీవనాధారం కొనసాగిస్తున్నారు మేము ఆ భూమిని సాగు చేసుకుంటూ మా ఆడపిల్లలకు కట్న కానుకలు రూపంలో వాటిని వరకట్నంగా ఇచ్చాము. కొందరు ఏదైనా జబ్బు చేసినప్పుడు ఆస్పటల్ కు బిల్లుల కొరకు ఆ భూమిని బ్యాంకులలో తాకట్టు పెట్టి డబ్బులు తెచ్చుకొని అప్పుల బిల్లులు చెల్లిస్తున్నాము, మా తాతలు తండ్రులకు, తండ్రులు మాకు, మేము మా కొడుకులకు, వారసత్వ భూమిగా వాటిని పంచి ఇస్తున్నాము, ఇప్పుడు ఆ భూమిని కోల్పోయినచో మా కుటుంబాలు జీవనాధారం లేక రోడ్డపాలు అయ్యే పరిస్థితి ఉంది. ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్ నగర్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా గెలిచి ప్రస్తుత ప్రభుత్వంలో మంత్రి గా బాధ్యతలు చేపట్టినందుకు మాకు చాలా సంతోషంగా ఉంది. కానీ మా భూములకు నష్టపరిహారం చెల్లిస్తామని, అన్యాయం చేయబోమని చెబుతున్నారు కానీ ఆ భూములు మేము ఒక్కసారి కోల్పోయినచో మరలా భూములు ఎక్కడ కొనలేని పరిస్థితి ఉన్నదని మా రైతులందరి పై దయవుంచి వ్యవసాయ యూనివర్సిటీని వేరే చోటకు మార్చాలని కోరుతున్నామన్నారు. లేని యెడల మాకు సావే శరణ్యం అని మందు డబ్బాలు పట్టుకుని తహసీల్దార్, ఆర్డీఓ కార్యాలయాల ముందు నిరసన చేపట్టి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో 1041 లో సాగు చేసుకుంటున్న రైతులు పాల్గొన్నారు.




## మట్టి విగ్రహాలు వాడుదాం పర్యావరణాన్ని కాపాడుదాం

### డి వై ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ పిలుపు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 23: పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాబోయే వినాయక చవితి సందర్భంగా ప్రజలు మట్టి విగ్రహాలను మాత్రమే వినియోగించుకోవాలని డివై ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ విజ్ఞప్తి చేశారు. ఆయన కొత్తగూడెం లో జరిగిన భారత ప్రజాతంత్ర యోజన సమాఖ్య డివైఎఫ్ఐ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "ప్రతి ఏడాది ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పిఓపి) విగ్రహాల వల్ల జలమార్గాలు, చెరువులు, వాగులు, నదులు తీవ్రంగా కలుషితం అవుతున్నాయి. ఆ రసాయనాల ప్రభావం వల్ల చేపలతో పాటు నీటి జీవ వ్యవస్థ మొత్తం నాశనమవుతోంది. భవిష్యత్ తరాల కోసం పర్యావరణాన్ని కాపాడాలంటే మట్టి విగ్రహాల వినియోగం తప్పనిసరి" అని అన్నారు. విగ్రహాల రూపకల్పనలోనూ, వాటి వినియోగంలోనూ స్థానిక కూలీలు, శిల్పులు, మట్టి కార్మికులు ఆధారపడతారని, మట్టి విగ్రహాలు వాడటం వల్ల వారికి ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంలో యువతను పర్యావరణ పరిరక్షణలో ముందుండి అవగాహన కల్పించాలని, ప్రతి ఇంటా మట్టి విగ్రహాలనే ప్రతిష్ఠించాలని కోట రమేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లిక్కి బాలరాజు, కాలంగి హరికృష్ణ , జిల్లా ఉపాధ్యక్షులు చందర్రావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## గొప్ప పోరాట యోధుడు కుక్కడపు ప్రసాద్ ములకలపల్లి రాములు

కోదాడ , ఆగస్టు 23(వాయిస్ టుడే ప్రతినిధి) : నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంత కృషి చేసిన గొప్ప పోరాటయోధుడు అజాతశత్రువు కామ్రేడ్ కుక్కడపు ప్రసాద్ అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు అన్నారు. శనివారం స్థానిక సుందరయ్య భవనంలో జరిగిన కుక్కడపు ప్రసాద్ ఐదో వర్ధంతి సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

ఈసందర్భంగా రాములు మాట్లాడుతూ కోదాడ పట్టణ అభివృద్ధితో పాటు కార్మిక కర్షక ఉద్యమాల్లో కుక్కడపూ ప్రసాద్ ప్రముఖమైన పాత్ర పోషించారని ఆయన కొనియాడారు కోదాడ ప్రాంత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు ఉద్యమాన్ని నిర్వహించడంలో కూలి భూమి కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసి అనేక విజయాలు సాధించిన చరిత్ర ప్రసాద్ కి ఉందని అన్నారు వర్గ ఉద్యమాలతో పాటు సామాజిక ఉద్యమాల్లో అలు పెరగని పోరాటయోదనని ఆయన అన్నారు మార్క్సిస్టు పార్టీ ఉద్యమంలో జిల్లా స్థాయి నాయకుడిగా కోదాడ వార్డు మెంబర్ గా ప్రజా నాయకుడిగా పేరు ప్రఖ్యాతలు గడిచారని వారన్నారు ఈయొక్క వర్ధంతి సభకు సిపిఎం పట్టణ కార్యదర్శి మిట్ట గనుపుల ముత్యాలు అధ్యక్ష వహించగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు వట్టేపు సైదులు షేక్ సైదా జిల్లేపల్లి నరసింహారావు సిపిఎం సీనియర్ నాయకులు మేదరమట్ల వెంకటేశ్వరరావు సిఐటియు జిల్లా నాయకులు నారాయణ అనంతగిరి చిలుకూరు కోదాడ సిపిఎం మండల కార్యదర్శిలు రాపోలు సూర్యనారాయణ అలసగాని బ్రహ్మయ్య నాగాటి రాములు కుక్కడపు నళిని సిపిఎం జిల్లా నాయకులు జుట్టుకొండ బసవయ్య ప్రముఖ వైద్యులు డాక్టర్ సూర్య నారాయణ డాక్టర్ శ్రీనివాసరెడ్డి ప్రముఖ న్యాయవాదులు వి రంగారావు ఉయ్యాల నరసయ్య ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంఘాల నాయకులు పంది తిరుపతయ్య ఏనుగుల వీరాంజనేయులు కొరట్ల శ్రీను పట్టణ కమిటీ సభ్యులు దాసరి శ్రీను చిత్తలూరి భీమయ్య జుట్టు కొండ వీరయ్య మరి అన్న గోపి తదితరులు పాల్గొన్నారు.



## హుస్నాబాద్ పట్టణంలో రెండు ద్విచక్ర వాహనాలు డి

### ఒకరి మృతి ఇద్దరికీ గాయాలు

### మృతుని కుటుంబ సభ్యుల రాస్తారోకో గంటపైగా నిలిచిన వాహనాలు

వాయిస్ టుడే ప్రతినిధి ఆగస్టు 23 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో స్థానిక చౌరస్తాకు వెళ్లే రహదారిలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో ఒకరు చనిపోయారు ఇద్దరికీ తీవ్రంగా గాయల పాలయ్యారు. ఈ సందర్భంగా మడద గ్రామం నుండి తల్లి కొడుకులు వస్తున్న క్రమంలో ఎదురుగా అరపల్లికి చెందిన నమిలికొండ రామకృష్ణ వస్తన్న క్రమంలో రెండు బైకులు ఢీకొనడంతో వరద గ్రామానికి చెందిన బూడిద అజయ్ అక్కడికక్కడే మృతి చెందాడు. అతను తల్లి మరియు నమలికొండ రామకృష్ణ తీవ్ర గాయపడడముతో స్థానికులు వెంటనే 108 అంబులెన్స్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రామకృష్ణ పరిస్థితి విషమంగా ఉండడంతో సిద్దిపేటకు తరలించారు. మృతుని తల్లి తీవ్రల గాయాలు కావడంతో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. మృతుని బంధువుల స్థానికుల రాస్తా రోకో న్యాయం చేయాలంటూ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో ద్విచక్ర వాహనాలు ఢీకొల్ల సంఘటనలు మృతి చెందిన బూడిద అజయ్ కుటుంబ సభ్యులు పచ్చిమట్ల రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ధర్నా రాస్తారోకో చేశారు. దాదాపు రెండు గంటల పాటు రస్తారోకో చేయడంతో ఎటు కిలోమీటర్ల దూరంలో వాహనాలు నిలిచిపోయాయి. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి మృతిని బంధువులను సంజాయించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చి రాస్తారోకో విరమింప చేశారు.

### యాక్సిడెంట్‌కు బెల్ట్ షాపులే కారణమా

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ శనివారం ఉదయం జరిగిన యాక్సిడెంట్ కు బెల్ట్ షాపులు కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. అర్ధరాత్రి రెండు గంటలకు కూడా బెల్ట్ షాపులలో మద్యం అమ్ముతున్నారని, పొద్దున్నే మద్యం తాగడానికి వచ్చి ఇష్టం వచ్చిన రీతిలో వాహనాలు నడుపుతూన్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దాదాపు వంద బెల్టు షాపులు నడుస్తున్నాయని స్థానికులు చెప్తున్నారు. గతంలో కూడా ఎన్నో ప్రమాదాలు జరిగాయని బిల్డ్ షాపులపై స్థానికులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. బెల్ట్ చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## అమావాస్య అన్నదానం మహాభాగ్యం

### టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగాసీతారాములు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 23: అమావాస్యను పురస్కరించుకొని అన్న సంతర్పణ చేయడం అభినందనీయమని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు అన్నారు. శనివారం కొత్తగూడెం చిల్డ్రన్స్ పార్క్ వద్ద అన్నపూర్ణ సేవాసమితి ఆధ్వర్యంలో అన్న సంతర్పణ చేయడానికి ముందుకు వచ్చిన ప్రముఖులకు వారి కుటుంబసభ్యులకు దేవుడి ఆశీస్సులు ఉండాలని, చేస్తున్న ప్రతి పనిలో విజయం చేకూరాలని ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్ళు వర్ధిల్లాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్తలు కొదుమూరి శ్రీనివాసరావు, కంబంపాటి రమేష్, గునపాటి ఆనంద్, జీవీ, వీరభద్రం,అచ్యుతం, ప్రకాశరావు, సుదర్శన్,సురేష్,సుదాకర్,నగేష్, అనంతం, సత్యనారాయణ, ఉమా మహేశ్వరరావు, రమేష్ , జయప్రకాష్, లక్ష్మణ్,కేవి పలువురు పురప్రముఖులు పాల్గొన్నారు.





## నాగార్జునసాగర్ డ్యాం 26 గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల

**ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 4,40,686,క్యూసెక్కులు,**

**ప్రాజెక్టు26 క్రస్ట్ గేట్ల ద్వారా,3,61,322 లక్షల క్యూసెక్కులు**

**584.60 అడుగులకు చేరుకున్న ప్రాజెక్టు నీటిమట్టం**

**సాగర్ ప్రాజెక్టు వద్ద పర్యాటక్కుల సందడే సందడే**

నాగార్జునసాగర్ ఆగస్టు 23 వాయిస్ టుడే ప్రతినిధి: ఎగువ నుండి భారీ వరద ప్రవాహం వస్తున్న నేపథ్యంలో శనివారం నాగార్జునసాగర్ డ్యాం 26 క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని దిగువ విడుదల చేస్తున్నారు.సాయంత్రానికి,ప్రాజెక్టు,ఇన్ ఫ్లో 4,40,686, క్యూసెక్కుల నీరు ప్రాజెక్టు కొనసాగుతుంది,ఈ నేపథ్యంలో ప్రాజెక్టు అధికారులు,ఔట్ ఫ్లో,413,973, క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతుంది, ,క్రస్ట్ గేట్ల ద్వారా 3,61,322, క్యూసెక్కుల,నీరు కొనసాగుతుంది,26 గేట్లు 10 అడుగులు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు,కాగా ప్రస్తుత నీటిమట్టం 584.60 అడుగులకు చేరుకుంది,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 296.2810,టీఎంసీల నీరు నిల్వ ఉంది,సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 9,019,క్యూసెక్కులు,ఎడమ కాల్వ ద్వారా 7518,క్యూసెక్కులు,మెయిన్ పవర్ హౌస్ ద్వారా 33414, క్యూసెక్కులు ఎస్ఎల్‌బీసీ ద్వారా 2400,క్యూసెక్కులు,ల్ఎల్సీ నుంచి 300 క్యూసెక్కులు నీరు విడుదల చేస్తున్నారు.



## శ్రీవాణి జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా ఆగస్టు–23 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండలం నర్సయ్య పల్లి గ్రామంలోని విజయ ఏసి ఫంక్షన్ హాల్లో శ్రీవాణి జూనియర్ కళాశాల ప్రెషర్స్ డే సంబరాలు ఘనంగా ని నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల చైర్మన్ లయన్ డాక్టర్ రేకులపల్లి విజయ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు లోను కాకుండా శ్రద్ధగా చదివి తల్లి తల్లిదండ్రులకు కళాశాలకు పేరు తీసుకురావాలన్నారు.అనంతరం శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ కె తిరుపతి మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ బాలసాని శ్రీనివాస్ కళాశాల విద్యార్థులు సాధించిన మార్కులు తెలియజేస్తూ టాపర్లకు ముఖ్య అతిథి డాక్టర్ రేకులపల్లి విజయ మేడం చేతుల మీదుగా బహుమతులు ప్రధాన చేయడం జరిగింది. ఈ విద్యా సంవత్సరం వివిధ కళాశాలలో ఇంజనీరింగ్ సీట్లు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేయడం జరిగింది. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమంలతో ఆహుతులను అలరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ వాణి డిగ్రీ, పీజీ ప్రిన్సిపల్ బండారి కమలాకర్ , అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది..

## ఇళ్ల పై నుంచి విద్యుత్ లైన్లు తొలగించేందుకు చర్యలు

ముదిగొండ మండలం ఆగస్ట్ 23 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని వెంకటాపురం పరిధిలో ఎస్సీ అండ్ బీసీ కాలనీలో ఇండ్ల మీద నుంచి వెళుతున్న 11 కేవీ విద్యుత్ లైన్స్ మార్చడం కోసం స్థానికలు గతంలో ప్రజావాణి లో పిర్యాదు మేరకు 11 కేవీ లైన్ మార్చడం కోసం అంచనాలు వేసి ముదిగొండ నుంచి గోకినపల్లి రహదారి వెంబడి వేయడానికి విద్యుత్ శాఖ నుంచి అన్ని అనుమతులు ఇచ్చి మరియు పనులు కూడా ప్రారంభించడం జరిగింది,కానీ ముదిగొండ నుంచి గోకనపల్లి రహదారి పక్కనే వున్న వినియోగదారులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ లైన్ వేయకుండా నిలిపి వేయడమైంది. ఇట్టి విషయం మీద స్థానిక వెంకటాపురం ఎస్సీ మరియు బీసీ కాలనీ వాసులు తిరిగి ఖమ్మం కలెక్టర్ ప్రజావాణి లో ఫిర్యాదు చేయడమైనది.ఈ విషయం మీద ఖమ్మం జిల్లా విద్యుత్తు శాఖ సూపరింటెండెంగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసా చారి, డివిజనల్ ఇంజనీర్ సీహెచ్. నాగేశ్వరరావు మరియు ఆర్ అండ్ బీ కి చెందిన ఈఈ మరియు స్థానిక విద్యుత్ శాఖ ఏఈ ఏడిఈ పాల్గొని వారి స్థానికులు అభిప్రాయాలు తెలుసుకోవడం జరిగింది.

## ప్రతినెలా నాలుగవ శనివారం బ్యాగ్ లెస్ డే - డిఈఓ నాగ పద్మజ

ముదిగొండ మండలం ఆగస్ట్ 23 వాయిస్ టుడే : ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి నాగ పద్మజ జడ్పీహెచ్ఎస్ ముదిగొండ ఎంపీపీఎస్ మేడిపల్లి మరియు మండల వనరుల కేంద్రం ఎంఆర్సీను సందర్శించడం జరిగింది.ముదిగొండ మరియు మేడేపల్లి పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రతినెలా నాలుగవ శనివారం బ్యాగ్ లెస్ డే నిర్వహించాలని, బ్యాగ్ లెస్ డే గురించి ఉపాధ్యాయులకు వివరించడం జరిగింది. అదేవిధంగా ఎంఆర్సి ఆధార్ సెంటర్ లో పిల్లల ఆధార్ అప్డేట్ గురించి తెలుసుకోవడం జరిగింది .అదేవిధంగా మండలంలో గల అన్ని పాఠశాలల విద్యార్థులు,ఉపాధ్యాయుల యొక్క ఎఫ్.ఆర్.ఎస్ మరియు ఆన్లైన్ స్టేటస్ వివరాలు తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రమణయ్య స్థానిక ఉపాధ్యాయులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన తహాశీల్దార్

ముదిగొండ మండలం ఆగస్ట్ 23 వాయిస్ టుడే : మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనం అందించాలని ముదిగొండ తహాసిల్దార్ సునీతా ఎలిజబెత్ అన్నారు. శనివారం మధిర నియోజకవర్గం మధిర మండల పరిధిలోనే కృష్ణాపురం గ్రామ సమీపంలో ఉన్న ముదిగొండ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల/కళాశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలోనే వంటగదిని పరిసరాలను మధ్యాహ్న భోజనాన్ని నిశితంగా పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అల్పాహారం అందుతుందా లేదా, హాస్టల్ వసతులు సరిగ్గా ఉన్నాయా, ఉపాధ్యాయుల విద్యా బోధన పనితీరు, విద్యాబోధనపై పలు అంశాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ అయినాల సైదులతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను పటిష్ట పరిచేందుకు అనేక పథకాల ప్రవేశపెట్టిందని విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. విద్యార్థులకు అందవలసిన పౌష్టిక ఆహారం సరిగ్గా అందించకపోయినా సదరు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకుంటామని, విద్యార్థుల పట్ల దురుసుగా అసభ్యంగా ప్రవర్తించొద్దని, అలా ఎవరైనా ప్రవర్తిస్తే తమ దృష్టికి తీసుకురావాలని, సిబ్బంది పనితీరుపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తూ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం గురుకుల పాఠశాలపై ప్రత్యేక దృష్టి సారించిందని విద్యార్థులకు అనేక మౌలిక వసతులు సదుపాయాలు కల్పిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు కృషి చేస్తుందన్నారు.

# ఎల్లమ్మ చెరువు భవిష్యత్తులో టూరిజం హబ్‌గా అభివృద్ధి చెందుతుంది

**మంత్రి పొన్నం ప్రభాకర్**

**హుస్నాబాద్ శ్రీ రేణుకా ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్**



వాయిస్ టుడే ప్రతినిధి ఆగస్టు 23 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని ఈరోజు ఎల్లమ్మ గుడి దర్శించుకున్న మంత్రి పొన్న ప్రభాకర్ ఆలయ అభివృద్ధిపై ఆలయ ఈవో కిషన్ రావు ,ఇతర అధికారులతో కలిసి ఆలయ ఆవరణలో పెండింగ్ పనుల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు..

అమ్మవారి ఆలయం వద్దకు వచ్చే భక్తులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని దేవాలయ అధికారులను ఆదేశించారు.. అనంతరం హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు సుందరీకరణ అభివృద్ధి పనులు పరిశీలించారు సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. హుస్నాబాద్ కు చరిత్రాత్మక ఎల్లమ్మ గుడి ,ఎల్లమ్మ చెరువు కి సంబంధించి అభివృద్ధి హుస్నాబాద్ నియోజకవర్గంలో , హుస్నాబాద్ మున్సిపాలిటీ లో మార్పు తీసుకొచ్చే కార్యక్రమం జరుగుతుంది. 15 కోట్ల రూపాయలతో ఎల్లమ్మ చెరువు ఆధునీకరణ సుందరీకరణ అభివృద్ధి జరుగుతుంది

బతుకమ్మ ,దసరా పండగ లోపు అభివృద్ధి పురోగతి ఉండాలని కాంట్రాక్టర్లు, మున్సిపల్, ఇతర అధికారుల తో సమీక్ష చేసుకున్నాం..

భవిష్యత్ లో టూరిజం హబ్ గా కప్పు గుట్ట ,హరిత హోటల్ తేవడం చెరువులు అన్ని రకాల అభివృద్ధి చేసి వాటర్ బోట్స్ తీసుకొస్తాం..

ఎల్లమ్మ చెరువు కి కాకతీయుల కాలం నాటి చరిత్ర ఉంది. దానిని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నాం..

ఎల్లమ్మ గుడి కాంపౌండ్ పెట్టుకున్నాం.. పండగలకు వచ్చే వారికి జూబ్లీహిల్స్ పెద్దమ్మ ఆలయం మాదిరి అక్కడే ఉండి బోజనాలు కార్యక్రమాలు చేసుకునేలా స్థలం ఉంది అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తాం..

హుస్నాబాద్ పట్టణ ఆసుపత్రి పనులు వేగ వంతంగా జరుగుతున్నాయి

అది పూర్తికాగానే పీజీ కాలేజీ ఇక్కడికి వస్తుంది..దాని వర్క్ కూడా వేగవంతంగా జరుగుతున్నాయి..

రోడ్డు డివైడర్ మధ్య సెంట్రల్ లైటింగ్ జరుగుతుంది..

ఎల్లమ్మ చెరువు నుండి మల్లె చెట్టు వరకు డివైడర్ తో కూడిన డబుల్ రోడ్డు వస్తుంది కొత్త చెరువు అభివృద్ధి ట్యాంక్ బండ్ నిర్మాణం చేసి అభివృద్ధి చేస్తాం.. జంక్షన్ అభివృద్ధికి ప్రణాళికలు చేస్తున్నాం..నగర అభివృద్ధికి ,నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి ఇంజినీరింగ్ కాలేజీ,ఇండస్ట్రియల్ పార్క్, మహాసముద్రం గండి టూరిజం ప్రాజెక్ట్ ,నాలుగు జిల్లాలో నాలుగు లైన్ రోడ్లు , జనగాం రోడ్డు లు వస్తున్నాయి

రైతాంగానికి వెన్నముఖ ఉపయోగపడే గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేస్తాం..కాలువల భుకు రైతులు సేకరించాలి..



## రైతులు అధైర్య పడవద్దు! జిల్లాలో యూరియా కొరత లేదు!

**కృత్రిమ కొరతకు తెరలేపిన బిజెపి, బిఆర్ఎస్: చింతకుంట విజయ రమణారావు**

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా ఆగస్టు–23వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్దపల్లి చింతకుంట విజయరమణా రావు పాల్గొని,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వర్షాకాలం పంటలకు సరిపడా యూరియా ను జిల్లాలో పకడ్బందీగా సరఫరా నిర్వహిస్తున్నామని, జిల్లా కలెక్టర్ సాగు జరుగుతున్న పంటను అంచనా వేసి సింగిల్ విండో ఫర్టిలైజర్ల ద్వారా రైతులకు యూరియాను అందిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కడ ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఎన్ డి ఏ లో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రానికి యూరియాను అందించడంలో వైఫల్యం చెందారని ఎద్దేవా చేశారు. జిల్లా వ్యాప్తంగా రెండు లక్షల డెబ్బై ఆరు వేల పై చిలుకు పంటలు సాగుబడి అవుతోందని ఇరవై ఎనిమిది లక్షల ఒక వంద తొంభై ఐదు మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉందన్నారు. పెద్దపల్లి, రామగుండం, మంథని, ధర్మారం అన్ని మండలాలలో రెండు లక్షల యాభై వేల ఎకరాలు సాగు జరుగుతుందని మరో పదిహేను వేల ఎకరాలు రైతులు వరి నాట్లు వేస్తున్నారని పేర్కొన్నారు. ఎస్సారెస్పీ ద్వారా చెరువులు కుంటలు సమృద్ధిగా ఉండడంతో సాగు బడికి రైతులు ముందుకు వచ్చారని వ్యవసాయ అధికారులు అంచనా వేశారని పేర్కొన్నారు. నెలవారీగా యూరియాను అందిస్తున్నామని జిల్లా మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో ఇరవై ఒక వేల ఐదు వందల ఎనభై ఒకటి మెట్రిక్ టన్నుల యూరియా మార్కెట్లో ఉందని పేర్కొన్నారు. కొత్తగా వేసే సాగు బడికి అరవై ఐదు టన్నుల యూరియా అవసరము పడుతుందని తెలిపారు. రైతులు యూరియా కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎవరికి ఇబ్బందులు లేకుండా చూస్తామని పేర్కొన్నారు. పెద్దపల్లి నుండి ఇతర ప్రాంతాలకు యూరియా తరలిపోకుండా నాలుగు చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేశామని ఇప్పటివరకు అరవై ఐదు నుండి డెబ్బై శాతం యూరియా ను రైతులు వినియోగించుకున్నారని తెలిపారు. రామగుండంలో ఉన్న ఎరువుల ఫ్యాక్టరీ డెబ్బై ఎనిమిది రోజులుగా మూతపడి ఉందని దానిని సరిచేసి తెరిపించే బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి లేదా అని అన్నారు. తెలంగాణకు నష్టం జరుగుతోందని ఎంపీలు పార్లమెంటులో ప్రశ్నించిన స్పందించడం లేదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంపీ లు, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి కేంద్ర మంత్రి జేపీ నడ్డా ను కలిసి యూరియా అందించాలని అడిగిన కేంద్రం స్పందించకపోవడం హాస్యాస్పదమన్నారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు ఏమి మాట్లాడుతున్నారో అర్థం అయ్యే పరిస్థితి లేదని పేర్కొన్నారు.

## వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం



హుజూర్ నగర్ ఆగస్టు 23 (వాయిస్ టుడే ప్రతినిధి): వాసవి వనిత క్లబ్ లెజెండ్ వారి ఆధ్వర్యంలో అమావాస్య అన్న వితరణ (అన్నదానం) దాతల సహకారంతో హుజూర్ నగర్ పట్టణంలో శ్రీ రాఘవేంద్ర సూపర్ మార్కెట్ దగ్గర 450 మందికి అన్నదానం చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని హుజూర్ నగర్ పట్టణ ఎస్సై బండి మోహన్ బాబు యాదవ్ చేతుల మీదుగా ప్రారంభించటం జరిగింది ఈ సందర్భంగా పట్టణ ఎస్సై బండి మోహన్ బాబుని వాసవి క్లబ్ వారు శాలువా తో ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు కరాలపాటి పాపారావు మాట్లాడుతూ గత 8 నెలల నుండి అన్న వితరణ (అన్నదాన )కార్యక్రమం ప్రతినెలా జరుగుతుందని అన్నారు అలాగే వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వీరవల్లి వెంకటేశ్వర్లు వాసవి క్లబ్ లెజెండ్ అధ్యక్షురాలు పోలిశెట్టి ఝాన్సీ రాణి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి తిపిరిశెట్టి ప్రవళిక హరీష్ ఓరుగంటి నాగేశ్వరరావు ఊరే ఇందిర వెంకయ్య బూరుగు శ్రీనివాసరావు వరగాని శ్రీనివాసరావు ఉప్పలంచు సతీష్ దాస నాగేశ్వరావు మట్టపల్లి శ్రీమన్నారాయణ పెండ్యాల నాని దోర్నాల దయాకర్ కాలంగి చిన నరసింహారావు గెల్లి పురుషోత్తం గుడిపాటి ప్రవీణ అత్తలూరి నరసింహారావు కామిశెట్టి కళావతి స్వామి శ్రీనివాసరావు పారేపల్లి సత్యనారాయణ స్వామి గోపి నిత్యశ్రీ చిలంచేర్ల గీత ఆనంద్ , స్రవంతి, పావని, సుభాషిణి, మౌనిక, శ్యామల, వెంకటలక్ష్మి, ఇందిరా, సోమిశెట్టి సాంబశివరావు వాణి , రాజేశ్వరీ , కళావతి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు: ఏవో సరిత

ముదిగొండ మండలం ఆగస్ట్ 23 వాయిస్ టుడే : ముదిగొండ మరియు మేడేపల్లి సొసైటీ ఇతర ప్రైవేట్ డీలర్ షాపుల నందు యూరియా అందుబాటులో ఉందని ఇప్పటివరకు 830 మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించగా 790 మెట్రిక్ టన్నుల యూరియా నియంత్రణ రైతులు వినయోగించుకోవడం జరిగిందని ఇంకా 40 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందని ముదిగొండ మండల వ్యవసాయ అధికారి సరిత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు మండలంలో యూరియా కొరత అనేది లేదని కావున రైతులందరూ ఎలాంటి ఆందోళన చెందకుండా యూరియా ని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పండగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

**గణేష్ నవరాత్రుల సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు పటిష్టమైన చర్యలు చేపట్టాలి**

**శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 23: శనివారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.రాబోయే గణేష్ నవరాత్రుల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేయాలని సూచించారు.గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో నియమ నిబంధనలను గురించి వివరించి వాటిని పాటించేలా చేయాలని తెలిపారు.శోభాయాత్ర సమయాలలో డీజేలు పెట్టడం,టపాసులు కాల్చడం వంటివి నిషేధమని గణేష్ ఉత్సవ్ కమిటీ వారికి తెలియజేయాలని సూచించారు.సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలగకుండా శోభాయాత్ర సమయంలో పకడ్బందీగా ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లను చేయాలని తెలిపారు.అనంతరం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు, మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు.ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి,భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి జిల్లాలోని సిఐలు,ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.